తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి

మంగళవారం 26 ఆగష్టు 2025 | పేజీలు : 8






## ఉన్నత స్థానాలకు ఎదుగుతున్న గురుకుల విద్యార్థులు

వార్తా 12వ పేజీలో

## ఎంపీ ఆర్ కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షకు సంఘీభావం

**మునగాల, ఆగష్టు 25(జనంసాక్షి):** బీసీలకు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు, బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కోసం బీసీ సబ్ ప్లాన్ కేటాయించాలని ఇందిరా పార్క్ లోని ధర్నాకు బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేట శివాజీ ముదిరాజ్ బీసీ ఉద్యమ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షకు సోమవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ, జనాభా దామాషా ప్రకారం సగానికి పైగా ఉన్న బీసీలకు అన్ని పార్టీలు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని అన్నారు అలాగే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ హాస్టల్ విద్యార్థుల సమస్యలు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల కిరణ్, గంటపంగు బుచ్చయ్య, సతీష్, నరేష్,నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ స్నేహితులు.. జర్నలిస్టులు..

- మైనారిటీ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ యూసుఫ్ బాబు
- భువనగిరి లో జరిగిన ఎం జే ఎఫ్ జిల్లా నూతన కార్యవర్గ, ప్రమాణ స్వీకార సభలో..







**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 25 (జనంసాక్షి):** సమాజ స్నేహితులు జర్నలిస్టులు అని మైనారిటీ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ యూసుఫ్ బాబు అన్నారు. సోమవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని ముస్లిం షాదీఖానలో జరిగిన ఎం.జే.ఎఫ్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మరియు సన్మాన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో పెరిగిపోతున్న అవినీతి, అక్రమాలను, తగ్గిపోతున్న మానవత విలువలను, సామాజిక రుగ్మతులను, జర్నలిస్టులు,తమ కలాలతో వాస్తవాలను, నిర్భయంగా రాసి,ప్రజల గుండెల్లో నిలిచి పోవాలన్నారు. అసమానతలు రూపు మాపడానికి, సమాజంలో జరుగుతున్న అక్రమాలను, వైద్యుని వలె శస్త్ర చికిత్సా చేసి,ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలన్నారు.మంచి కథనాలు రాసే జర్నలిస్టులకు, ప్రజల్లో ఎల్లప్పుడు గౌరవం ఉంటుందన్నారు.దేశ సమైక్యత,సమగ్రతలకు భంగం కలుగకుండా, ప్రజల్లో జాతీయతా భావాలను పెంపో%శీ%దించే విధంగా మన కథనాలు ఉండాలన్నారు..ప్రముఖ న్యాయవాది, ఏ జీ పీ, ఎం.ఏ.రహీం మాట్లాడుతూ మంచి వార్తలు రాసే జర్నలిస్టులు ప్రజల గుండెల్లో నిలిచి పోతారన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారదులుగా నిలువాలన్నారు.వాస్తవాలను వక్రీకరించకుండా, నిజాయితీ గా వార్తలను రాయాలన్నారు.ఎం.జే. ఎఫ్ ప్రజలను చైతన్యం చేసే, గొప్ప సంఘం గా ఎదగాలన్నారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడుగా ఎండీ సుజా ఉద్దీన్ ను, ప్రధాన కార్యదర్శిగా ఎండీ ఇస్టియక్, కోశాధికారి బైరపాక సిరీల్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఎం.జె.ఎఫ్ గౌరవ సలహాదారులు అఖిల్ పాషా, ఇబ్రహీం బియబాని, గౌరవాధ్యక్షులు డాక్టర్ శేక్ హమీద్ పాష, ఉపాధ్యక్షులుగా ఎండి షాబుద్దీన్, చినబత్తిని మత్యాస్, ఎండీ షరీఫ్,ఎండీ ఖుర్షీద్, ఎండీ అంజాద్,ఎండి తకిఉద్దీన్ నియమించారు, అదేవిధంగా ఆర్గనైజింగ్ సెక్రటరీగా షానూరు బాబా, సహాయ కార్యదర్శులుగా, రెహమాన్,షేక్ రషీద్, బురహన్, నియమించారు, కార్యవర్గ సభ్యులుగా,సైమన్ ఉస్మాన్, పాషా, ఫెరోజ్, ఖదీర్, ప్రచార కార్యదర్శిగా జాకీర్ నియమించారు, ఈ కార్యక్రమంలో వెంకటయ్య, ఆంధ్రయ, ఇంతియాజ్,అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజా సంక్షేమ ప్రభుత్వం

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి..





**మిర్యాలగూడ, ఆగస్టు 25 (జనంసాక్షి)** నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా అడవిదేవులపల్లి మండలంలోని బంగారుకుంట తండా వద్ద నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన మరియు మోల్కచర్ల గ్రామంలో నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన దామరచర్ల మండలం బెట్టైతండా వద్ద నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన చేశారు.

మిర్యాలగూడ మండలంలోని తకెళ్ళపాడు గ్రామంలో నూతన అంగన్వాడీ బిల్డింగ్ మరియు సీసీ రోడ్డు శంకుస్థాపన,వేములపల్లి మండలం సల్కునూరు గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్ మరియు అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన,మాడుగుల పల్లి మండలం పాములపాడు గ్రామంలో నూతన అంగన్వాడీ మరియు గ్రామ పంచాయతీ బిల్డింగ్స్ శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అతి తక్కువ సమయంలోనే ప్రజలకు సన్నబియ్యం పంపిణీ,ఇందిరమ్మ ఇళ్లు ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,నూతన రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ,రైతు భరోసా, ఇలా అనేక సంక్షేమాలు పేద ప్రజలకు అందించి ప్రజా ప్రభుత్వంగా ప్రజల మన్ననలు అందుకుంటుంది అని అన్నారు. అలాగే మారు మూల గ్రామాలలో పేద పిల్లలకు పౌష్టిక ఆహారం అందించే లక్ష్యంగా నూతన అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు. పిల్లలకు మొదటి అక్షరాలు నేర్పించే పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు కావున ప్రతీ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,బీఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు..





## అశ్వరావుపేట లో దారుణం..

### భార్య అనుమానస్పద మృతి

**అశ్వరావుపేట ఆగస్టు 25,(జనంసాక్షి):** ఖమ్మం జిల్లా కల్లూరు మండలం ముదిగొండ కు చెందిన వెంకటేశ్వరరావు కూతురు పూల లక్ష్మీ ప్రసన్న (33) దారుణ మృతి చెందింది దాదాపు 15 రోజులు ఏం రోజుల క్రితం కల్లూరు మండలంలోని కాన్ కాన్ పేటకు చెందిన పూల నరేష్ బాబుకు ఆమె వివాహం జరిగింది. వీరికి మూడు సంవత్సరాల పాప ఉంది. కుటుంబ కలహాల కారణంగా నరేష్ బాబు లక్ష్మీ ప్రసన్నతో కలిసి అశ్వరావుపేటలో తన అక్క దాసరి విజయలక్ష్మి ఇంట్లో నివాసం ఉంటున్నాడు. గత 23న లక్ష్మీప్రసన్న ఇంట్లో పనులు చేస్తూ జారి గాయపడిందని నరేష్ బాబు ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే ఆమెకు రాజమండ్రి కిమ్స్ ఆసుపత్రికి తరలించారు అయితే తల్లిదండ్రులు అక్కడకు చేరుకొని చూడగా లక్ష్మీప్రసన్నకు శరీరంపై గాయాలు ఉండటానికి గమనించారు చికిత్స పొందుతూ ఆమె 24వ తేదీ ఉదయం మృతి చెందింది.



## హుజూర్ నగర్ నూతన ఎస్సై ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు

**హుజూర్ నగర్, ఆగస్టు 25 (జనంసాక్షి):**
భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ కు నూతన ఎస్సై బండి మోహన్ బాబు ని మర్యాదపూర్వకంగా బిజెపి నాయకులు కలిసి వారిని శాలువాతో సత్కరించారు. సోమవారం ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి ట్రాఫిక్, పార్కింగ్ సమస్యల గురించి చర్చించారు. పట్టణంలో సరైనటువంటి సిసి కెమెరాలు లేక పోయేసరికి బైక్ లు, ఇండ్లలో చోరీలు బాగా జరుగుతున్నాయన్నారు. యువత మద్యానికి, గంజాయికి బానిసలుగా మారి పెడదారి పడుతున్నారని వీటన్నిటిపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, పట్టణ నాయకులు బలవంత్ సింగ్, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి)** : జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 27న బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల అధ్యక్ష , కార్యదర్శులు దండ శ్యాంసుందర్ రెడ్డి, సుదగాని నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ కంటి హాస్పిటల్, సూర్యాపేట వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు, ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రేషన్ షాపుల బంద్‌కు సిద్ధమైన రేషన్ డీలర్లు

○ వచ్చేనెల 5న రాష్ట్ర వ్యాప్త రేషన్ షాపుల బంద్ కు పిలుపు ○ 5 నెలల కమీషన్ డబ్బులు ఆగడంతో ఆర్థిక ఇబ్బందులు
○ గౌరవ వేతనం, కమిషన్ పెంపు కొరకు ○ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేత

**టేకులపల్లి, ఆగస్టు 25( జనంసాక్షి):**
రాష్ట్రవ్యాప్తంగా వచ్చే నెల 5న రేషన్ షాపుల బంద్ కు సిద్ధం కావాలని యోచిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఊకే శేఖర్ రావు పిలుపునిచ్చారు. ఇప్పటికే ఐదు నెలల నుండి రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ డబ్బులు ఇవ్వలేదని, గౌరవ వేతనం, కమిషన్ కూడా పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ మేరకు సోమవారం రేషన్ డీలర్లకు జిల్లా సంఘ నాయకుల తో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ కు రేషన్ డీలర్లు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డీలర్ల కొరకు మానిఫెస్టోలో పెట్టిన రూ.5 వేలు గౌరవ వేతనం,రూ. 300 కమీషన్ పెంపు ను వెంటనే ప్రకటించాలని కోరారు. జాయింట్ కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రంలో ప్రధాన డీలర్ల సమస్యలు 1. రేషన్ షాపులను మిని సూపర్ మార్కెట్లుగా గుర్తించి మరిన్ని నిత్యావసర సరుకులను పేద ప్రజలకు అందుబాటులోకి తేవాలి,2. దుమ్ము, దూళితో తరుచూ అనారోగ్యం పాలవుతున్న రేషన్ డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు జారీ చేయాలి.3. బియ్యం దిగుమతి చార్జీలను ప్రభుత్వమే భరించాలి.4. రేషన్ డీలర్ చనిపోతే రేషన్ డీలర్ కుటుంబానికి దహన సంస్కారాలకు రూ.30000 చెల్లించాలి. 5. గత 10 సం.లుగా పేరుకుపోయిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలి.6.గోదాముల నుండి భారీ ఆన్లైన్ వెయింగ్ కాంటాల(లారీనితూకం వేసే విదంగా) ద్వారా రేషన్ షాపులకు సరుకుల పంపిణీ జరిగేలా గోదాం ప్రాంగంణంలో శాశ్వత ప్రతిపదికన వే-



బ్రిడ్జిలు ఏర్పాటు చేయలి.7. పోర్టు బిలిటీ సిస్టం వచ్చినందున రేషన్ కార్డుల బైఫర్గెషన్ విదానాన్ని నిలుపుదల చేసి, కొత్త షాపుల ఏర్పాటు రద్దు చేయాలి. అత్యవసరమయితే గ్రామీణ ప్రాంతాల్లో 800 కార్టులు, పట్టణ ప్రాంతాల్లో 1200 కార్టులకు పైబడి ఉన్న రేషన్ షాపులను మాత్రమే బైఫర్గెషన్ చేయాలి. 8.కరోనాతో మరణించిన రేషన్ డీలర్ల కుటుంబాలకు 20 లక్షల రూపాయల ఎక్స్రేషియా అందించాలి.9. ప్రతి రెండు సంవత్స రాలకి ఒకసారి చేపట్టే మా ఆథరైజేషన్ రిణ్ వల్స్ ను ఎలాంటి రిణీవల్స్ లేకుండా శాశ్వత ప్రాతిపదికన కొనసాగించాలి. 10. గోదాముల నుండి రేషన్ దుకాణాలకు చేర్చేసరికి బియ్యం తరుగు వచ్చి డీలర్లు నష్టపోతున్నందున, తరుగుదల క్రింద 2% బియ్యం కోటాను అదనంగా అందించాలి.11. రేషన్ దుకాణాల యెక్క అద్దె ను ప్రభుత్వమే భరించాలి. 12. ఏ నెల కమీషన్ ను ఆ నెలలోనే ఇవ్వగలరు.(2, 3 నెలలుగా కమీషన్ రావాలి. కాని రావడం లేదు).13. హైద్రాబాద్ నగరంలో "రేషన్ భవన్" నిర్మాణానికి 1000 చ.గ.ల స్థలం కేటాయించాలి. 14. రేషన్ డీలర్లలలో ఉన్నత విద్యావంతులైన వారికి శాఖాపరమైన పదోన్నతు లను కల్పించి వారి సేవలను వినియోగించు కోవాలి. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వుకే శేఖర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరం ముత్తయ్య ,జిల్లా కోశాధికారి బానోత్ బాలు, గౌరవ సలహాదారుడు జి హేమచందర్ , టేకులపల్లి మండల అధ్యక్షులు ఆంగోత్ సంతులాల్ , జిల్లా ప్రచార కార్యదర్శి వెంకటేష్ , జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్ భాగ్యమ్మ , డీలర్లు పి రాణి , కే పద్మ , అనంతరాములు , ఎస్ రాణి , వెంకటేశ్వర్లు , పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ మహాగర్జన జయప్రదం చేయాలి

**ఛలో హైదరాబాద్ మహా గర్జన కు వికలాంగుల, వృద్ధుల, వితంతువుల చేయూత పెన్షన్ దారుల సమావేశం మండల కన్వీనర్ కోట ఉపేందర్**



**భువనగిరి రూరల్,ఆగష్టు 25 (జనం సాక్షి)**
భువనగిరి మండలం వడాయి గూడెం గ్రామంలో వికలాంగులు వృద్ధులు వితంతువులు చేయూత పెన్షన్ దారుల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ కోట ఉపేందర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ పాల్గొనిమాట్లాడుతూ మండలంలో వాడయి గూడెంలో వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళ చేనేత బీడీ గీత కార్మికుల పెన్షన్ పెంపు కొరకై సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ మహాగర్జన జయప్రదం చేయాలని పెన్షన్ పెంపుకొరకై లక్షలాదిగా హైదరాబాదుకు తరలి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుబ్బ రామకృష్ణ మాదిగ, కోట రామచంద్ర మాదిగ, కోట ఉపేందర్, కోట మహేందర్, పెద్దలక్ష్మి,నీలం మల్లయ్య, ఆనందమ్మ,కోట పార్వతమ్మ, కోట సాయమ్మ,బండారపు చంద్రయ్య, చుక్కల లక్ష్మి, కుక్కుట్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల కమిషన్ బకాయిలను వెంటనే చెల్లించాలి

**ఓర్సు వెంకన్న.. మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు**

**తుంగతుర్తి ఆగస్టు 25 (జనంసాక్షి)**
రేషన్ డీలర్లకు ప్రభుత్వం ఇస్తున్న కమిషన్ 5 నెలల నుంచి రాకపోవడంతో డీలర్లు ఇబ్బంది పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ వెంటనే చెల్లించాలని రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు కోర్సు వెంకన్న అన్నారు. సోమవారం స్థానిక తాసిల్దార్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి రేషన్ డీలర్లకు రావలసిన కమీషన్ రాకపోవడంతో డీలర్లు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులకు అనుగుణంగా ప్రజలకు రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేస్తున్నామన్నారు రేషన్ డీలర్లకు ప్రభుత్వం నుండి ఏప్రిల్ నెల నుండి కమిషన్ రావడంలేదని అన్నారు



ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి రేషన్ డీలర్లకు కమిషన్ సకాలంలో చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల ఉపాధ్యక్షులు అబ్బ గాని శోభారాణి గౌరవాధ్యక్షులు ఈగల లక్ష్మయ్య రేషన్ డీలర్లు. రేణుక ఉప్పలమ్మ. శ్రీధర్. వెంకట నరసయ్య. విజయ్ కుమార్ వేణు. యాకయ్య తదితరులు పాల్గొన్నారు

## ఈవోడిఎల్డిఏకి వినతి పత్రం అందజేసిన గోపాలమిత్ర



**బూర్గంపహాడ్ ఆగష్టు 25 (జనంసాక్షి)** : వైరా ఈవోడిఎల్ డి ఏ కు రాష్ట్ర జాతీయ మానవ జంతు హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతినిధి టీ గోవిందరెడ్డి, గోపాలమిత్ర ప్రతినిధులు వారి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. పేర్కొన్న అంశాలు:- మాకు ట్రైనింగ్ ఇచ్చి గ్రామాలలో ఉదయము ఒక గంట సాయంత్రం ఒక గంట కృత్రిమ గర్భాధారణ, ప్రథమ చికిత్స చేసుకుంటూ మిగతా సమయంలో ఎవరి విధులను వారే నిర్వర్తించుకుంటూ పోషణ సాగించాలనే సంకల్ప%శీ%తో మమ్ములను నియమించింది. కాల క్రమేనా కొంత రెమ్యూనరేషన్ ఇచ్చుకుంటూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన పిదప అప్పటి ప్రభుత్వం మా సేవలను గుర్తించి రూ. 8500 అందజేసింది. ప్రభుత్వం దిగిపోతూ రూ. 11,050 పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. అప్పటి నుండి మా విధులు నిర్వహించుకుంటూ ప్రభుత్వ వైద్యశాఖ నిర్వర్తించే ప్రతీ కార్యక్రమంలో షీప్ అండ్ గోట్ దివార్మింగ్ లో, ఎఫ్ ఎం డి వ్యాక్సినేషన్ ఫెర్టిలిటీ, హెల్త్ క్యాంప్స్ లో పాల్గొంటూ వస్తున్నాము. మాకు రావలసిన రేమ్నరేషన్ 8 నెలలకు పది నెలలు కూడా రాకపోయేసరికి కుటుంబ పోషణ భారంగా మారుతుంది. అయినప్పటికీ ఉదయం, సాయంత్రం వేళల్లో ఇన్సిమినేషన్ చేస్తూ మిగతా సమయంలో వేరే పనులు చేసుకుంటూ ఉన్నాము. ఒక్కోసారి విధి నిర్వహణలో పశువుల తొక్కటం, పొడవడం వలన కొందరు గాయాల పాలయ్యారు. మాకు ఎవరు ఆరోగ్య భద్రత ? జరిగిన నష్టానికి మెడికల్ సపోర్ట్ గా డిపార్ట్మెంట్ పరంగా కనీసం స్పందించడం గాని, పరిశీలించడం గాని చేయుట లేదు. ఈ విషయం ఆలోచించి మానవతాదృకృథం తో మాకు గోపాల మిత్రులకు న్యాయం జరిగేటట్లు చూడగలరు. మొన్న జరిగిన సెన్సెస్ ప్రకారం రాను రాను గ్రామాలలో ఎనిమల్ పాపులేషన్ తగ్గుతూ వచ్చింది. ఐటిసి ప్రైవేట్ వారు విచ్చలవిడిగా ఇన్సిమినేషన్ చేయడం వలన మాకు వాస్తవంగా సెన్సెస్ ప్రకారం మా గ్రామాలలో 30% పాపులేషన్ తగ్గింది. అయినప్పటికీ మాకు టార్గెట్ పెంచుతూ వస్తున్నారు. వారిని అరికట్ట వలసిందిగా కోరుచున్నాము. ఈ విషయమై లోగడ సీఈఓ కు, జెడి కి, ఈఓ దృష్టికి తీసుకు వెళ్ళామని, అయినా దానిమీద ఎవరు చర్య తీసుకోలేదు. మాకు ఇచ్చిన కంటైనర్లు క్యాన్లు పాతవి, పగిలి లిక్విడ్ నైట్రోజన్ 20 డేస్ కి డ్రై అయిపోతుంది, అవి కూడా కొత్తవి ఇప్పించగలరు. పైన విన్నవించిన విషయాలన్నింటిమీద ఆలోచించి మాకు న్యాయం చేయవలసిందిగా గోపాలమిత్ర వినతి పత్రం అందజేసింది.

### ఎమ్మెల్యే మట్టా రాగమయి చొరవతో

# 600ఎకరాలకు అందిన సాగునీరు..

**లోతువాగు చెరువు కాలువ పూడికతీత పనులు**

**వరిపైరుకు అందనున్న చెరువు నీరు**

**పెనుబల్లి, ఆగస్ట్ 25 (జనంసాక్షి)**

సత్తుపల్లి ఎమ్మెల్యే ఏ డాక్టర్ మట్ట రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ ల చొరవతో జరిగిన లోతు వాగు కాలువ పూడికతీత పనుల వలన సుమారు 600 ఎకరాల వరి పంటకు తక్షణమే సాగునీరు ఆదుబాటులోకి వచ్చాయాని రైతులు ఆనందం వ్యక్తం చేశారు, పెనుబల్లి మండల పరిధిలోని చౌడవరం,మొండికుంట,మండాలపాడు గ్రామాలకు చెందిన రైతుల పొలాలకుసాగు నీరు లేక దశాబ్దాలుగా ఇబ్బంది పడుతున్నారని, ఈ పొలాలకు లోతు వాగు చెరువు కాలువ నుండి సాగునీరు అందాల్సి ఉండగా ఆ కాలువ పిచ్చి మొక్కలు, మట్టితో పూడి డిపోయి సాగునీరు అందక వరి పొలాలు ఎండిపోయే పరిస్థితి రావడంతో, మండాలపాడు, చౌడవరం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎం ఎల్ ఏ మట్టా రాగమయి రాష్ట్ర నాయకులుమట్టా దయానంద్ వరి పంటకు తక్షణమే సాగునీరు అందించి రైతులను ఆదుకునే సదుద్దేశంతో లోతు వాగు చెరువుకాలువ పూడిక తీయడానికి జె సి పి ని పంపించడం జరిగిందని రైతులు ఆనందంతో వ్యక్తం చేశారు, ఎం ఎల్ ఏ ఆదేశాల మేరకుసోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయకట్టు రైతులతో కలిసి పనులు ప్రారంభించారు.దీని ద్వారా సుమారు 600 ఎకరాలు ఆయకట్టు రైతులకు మేలు జరుగుతుంది.రైతుల కష్టాలు చూసి స్పందించి కాలువ పూడిక పనులు చేపట్టిన రాగమయి దయనంద్ లకు , మండాలపాడు,చౌడవరం గ్రామ పంచాయతీ రైతులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతురాజు కిషోర్, చౌడవరం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భోగి హనుమంతరావు, మండాలపాడు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గాయం రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరు అశోక్,వసంతారావు, హరినాథ్, తోట నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ యడవల్లి సుబ్బారావు, ఆది నారాయణ , చౌడవరం, మొండికుంట, మండాలపాడు





ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్లో ఉన్న రేషన్ డీలర్ల కమీషన్ విడుదల చేయాలి

**బూర్గంపహాడ్ ఆగష్టు 25 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్ల సమస్యను పరిష్కరించి ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న రేషన్ డీలర్ల కమీషన్ ను విడుదల చేయాలని రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు నాయకోటి రాజు ఇచ్చిన పిలుపుమేరకు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో డీటీ సమ్మయ్యకు రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు రెడ్యానాయక్, కార్యదర్శి బానోతు బాలాజీ ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ హుస్సేన్, డీలర్లు వెంకటేశ్వర్లు, రమేష్, శ్రీను, కృష్ణాచారి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు యూరియా సరఫరా చేయాలి

**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకుల ధర్నా, ఏవోకు వినతి**

**బూర్గంపహాడ్ ఆగష్టు 25 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపుమేరకు బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు సోమవారం యూరియా కొరత లేకుండా రైతులందరికీ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం మండల వ్యవసాయాధికారి శంకర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత నెలకొందని, దీంతో రైతులు సకాలంలో యూరియా అందక వేసిన పంటలు దెబ్బతింటు న్నాయని ఆవేదన చెందుతున్నారన్నారు. రైతుపక్షపాతని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా, ఎరువులు అందించే విషయంలో ఘోరంగా విఫలమైంద న్నారు. రైతులకు సకాలంలో యూరియా అందించాలని, లేనిపక్షంలో మున్ముందు ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతులకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్టీయూ ఐటీసీ అధ్యక్షుడు సానికొమ్ము శంకర్రెడ్డి, సారపాక పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీను, యూత్, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులతో పాటు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# ప్రభుత్వాలు మారుతున్న... విద్య వ్యవస్థ తీరు మారడం లేదు..

**8300 కోట్ల స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి..**

**దేవరకొండ ఆగస్టు 25 (జనంసాక్షి)**

8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్ విడుదల చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో సోమవారం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్మెంట్, స్కాలర్షిప్పులను విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన రెండు సంవత్సరాలు కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల జీవితాలు పట్ల నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ , ఇంజనీరింగ్ పూర్తి చేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్మెంట్ స్కాలర్షిప్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్మెంట్ వస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థుల ఒత్తిడికి గురి చేస్తున్న యజమాన్యాలపై ప్రభుత్వం కనీసం పట్టించుకోక పోవడం సిగ్గుచేటన్నారు.ఒకవైపు రియంబర్మెంటు బకాయిలు చెల్లిస్తే తప్ప మేము కళాశాలలో నడవలేని స్థితిలో ఉన్నామని ప్రైవేటు యాజమాన్యాలు మోర పెట్టుకుంటున్నారని, ఫీజు రియంబర్స్మెంట్ పైన ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయని, మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుందన్నారు. ఇటు యాజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్యలో బలవుతున్నది విద్యార్థులేనని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరాల తరబడి అధికారులకు వినతిపత్రాలు ఇస్తున్న అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ప్రభుత్వ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలి. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు విక్రమ్, భూష రాజు ఈశ్వర్, దమ్ముజు అమితేష్, సుశాంత్, చిన్ను, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ చూసినా రైతులు బారులు తీరుతున్నారు..

**రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలి: వగ్గెల పూజ**




**అశ్వారావుపేటఆగస్టు 25,(జనంసాక్షి):**

ఈ రోజు అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో అశ్వారావుపేట మండల బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా సమస్య పట్ల రైతు పక్షాన బి ఆర్ఎస్ పార్టీ రైతు వేదిక ఎదుట ధర్నా నిర్వహించి, ఏ.ఓ.కి వినతి పత్రం అందించడం జరిగింది లిఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ గ్రామ రైతును కదిపిన యూరియా సమస్య గురించి చెప్తున్నారు... ఒక బస్తా యూరియా కోసం రైతులు పడరాని గోస పడుతున్నారని రైతు సమస్య తక్షణమే పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొనారు.

# రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

**ఐదు నెలల కమిషన్ వెంటనే విడుదల చేయాలి**

**అనుముల మండల అధ్యక్షుడు కోట్ల సరిత అశోక్**

**హాలియా ఆగస్టు 25 జనంసాక్షి**



రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని అనుముల మండల సంఘం అధ్యక్షులు కోట్ల సరిత అశోక్ అన్నారు సోమవారం నాడు రాష్ట్ర సంఘం పిలుపు మేరకు అనుముల మండల తాసిల్దార్ శాంతి లాల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సమస్యలు పరిష్కరించాలని ఐదు నెలల కమిషన్ విడుదల చేయాలన ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి ధనలక్ష్మి శ్రీనివాసు నామ పద్మ లింగయ్య. మల్లికార్జున లక్ష్మయ్య శంకర్ అంజిరెడ్డి నాగరాజు వెంకటమ్మ వనమ్మ తదితరులు పాల్గొన్నారు

# అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తి వద్ద 120 గ్రాముల గంజాయి పట్టివేత

**భూదాన్ పోచంపల్లి, ఆగస్ట్ 25 (జనంసాక్షి):**



భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో సోమవారం ఉదయం అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ వ్యక్తి వద్ద పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెట్రోలింగ్ లో భాగంగా అయ్యప్ప గుడి సమీపంలో అనుమానాస్పదంగా కనిపించడంతో, పోలీసులు అతనిని ఆపి తనిఖీ చేసారని, అతని వద్ద ఉన్న సంచిని పరిశీలించగా దాదాపు 120 గ్రాముల గంజాయి బయటపడిందని, పట్టుబడిన నిందితుడిని తంటి మిథున్ కుమార్ (33), తండ్రి పేరు తురంటీ తంటి అని గుర్తించారు. బిహార్కు చెందిన ఇతను భూదాన్ పోచంపల్లిలో సెంట్రింగ్ వర్కర్గా జీవనం సాగిస్తున్నట్టు తెలిపారు.తన వద్ద గంజాయి ఉన్న విషయాన్ని నిందితుడు ఒప్పుకున్నాడని, అతనిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని ఎస్ఐ పేర్కొన్నారు.

# త్రివేణిలో పర్యావరణహిత గణేశుని ఎగ్జిబిషన్

**ఖమ్మం, (జనంసాక్షి):** రాబోయే వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో సోమవారం గ్రీన్ గణేశా పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ రూపాలలో పర్యావరణహిత వినాయక విగ్రహాలను ఆకులు, పూలు, పండ్లు, ధాన్యాలు, రకరకాల పిండితో తయారుచేసి ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ పర్యావరణ అనుకూలమైన గణేష్ విగ్రహాలు మట్టి, ఆవుపేడ, పచ్చి కొబ్బరి చిప్పలు, కలప, కాగితం గుజ్జు వంటి సహజ సిద్ధమైన, సులభంగా కరిగిపోయే పదార్థాలతో తయారు చేయబడతాయి. ఇవి ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వలె పర్యావరణాన్ని కలుషితం చేయవు. ఈ విగ్రహాలను పూజించిన తర్వాత సులభంగా నీటిలో కరిగించవచ్చు, లేదా ఇంటి పెరట్లలో లేదా కుండీలలో నాటడం ద్వారా




మొక్కలుగా మార్చవచ్చు అని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి పండగ వెనకా ఓ మహోన్నత లక్ష్యం దాగి ఉంది. ప్రకృతిలో మమేకమవుతూ నేల-నీరు, చెట్టు - పుట్ట తదితర ప్రకృతి శక్తులన్నింటినీ ఆరాధించడం మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతోంది. ఇదే మన భారతీయ సంస్కృతి గొప్పదనం. కాబట్టి వినాయక చవితి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కనబెట్టి, పర్యావరణ హిత గణపతులకు ప్రాధాన్యమిద్దాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రైతన్నకు యూరియా ఎరువులు సక్రమంగా సరఫరా చేయాలి

**దమ్మపేట ఆగస్టు 25 జనంసాక్షి):** దమ్మపేట మండల కేంద్రంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు రైతులకు యూరియ కొరతతో ఇబ్బందులు పడుతున్నారని,త్వరగా యూరియ, ఎరువులు కొరత లెకండా చుడాలని కాంగ్రెస్ ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల వ్యవసాయశాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి,వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దొడ్డా రమేష్, నియోజకవర్గ నాయకులు సోయం విరభద్రం,పార్టీ రైతు సంఘం అధ్యక్షులు అంకత ఉమ మహేశ్వరావు,పార్టీ నాయకపోడు సంఘం నాయకులు రావుల శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు,మండల %ాజ% సెల్ అధ్యక్షులు రావూరి వీరయ్య,అబ్దుల్ జిన్న,మాజీ ఎంపీటీసీ కాసిన శ్రీనివాసరావు,వల్లెపు నాగేశ్వరావు,పాకనాటి శ్రీనివాసరావు,మద్దెల పుల్లారావు,రూప రాంబాబు,దండి లక్ష్మీ నారాయణ,మిచ్చేర నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభాకర్ కుటుంబానికి ఇప్పు ఆర్థిక సహాయం

**టేకులపల్లి, ఆగస్టు 25(జనంసాక్షి):** ఇంటి పైకప్పు కూలి మరణించిన టేకులపల్లి మండలం 9 వ మైల్ తండా గ్రామపంచాయతీ కోటల్ల గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మిక సంఘం(ఐ ఎఫ్ టి యు) నాయకులు ఈసాల ప్రభాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు ఏరియా కార్యదర్శి డి ప్రసాద్, భవన నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్టియు)మండల కార్యదర్శి కానుగుల వెంకన్న మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు సంఘటితంగా తమ సమస్యల కోసం పరిష్కారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ ఈసాల ప్రభాకర్ మరణం భవన నిర్మాణ కార్మిక సంఘానికి వారి కుటుంబానికి తీవ్రమైన లోటని అన్నారు. ఈసాల ప్రభాకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మెండు వినోదు, కొట్టెం వంశీ ఎర్రయ్య,ఊకె ప్రసాద్,డేగటి క్రాంతి కుమార్,మెండు రవీందర్,శేఖర్,జక్కుల వెంకన్న,పెనక సత్యనారాయణ,ఐ ఎఫ్ టి యు టేకులపల్లి ఏరియా ఉపాధ్యక్షులు డేగటి లాలయ్య, శోభన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు బెంచీల బహుకరణ

**తిరుమలగిరి (సాగర్) ఆగస్టు 25, (జనంసాక్షి):** మండలంలోని నాయకుని తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం నాయకుని తండా గ్రామానికి చెందిన ఫ్యూచర్ స్టార్ టీం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బెంచీలను బహుకరించారు. పుట్టిన ఊరుకు ఎంతో కొంత సహాయపడాలన్న ఉద్దేశ్యం తో స్కూలు విద్యార్థులకు సుమారు



50 వేల రూపాయల బెంచీలను బహికరించామని టీం లీడర్ మేరావత్ శివ అన్నారు .మునుముందు ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు అంజిబాబు ని టీం సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఫ్యూచర్ టీం సభ్యులను అభినందించారు .ఈ కార్యక్రమంలో మేరావత్ మునినాయక్, బిచ్చాలు ,నాగేందర్ ,బిచ్చ ,శౌరి ,రంగసాయి, పాండు, రమేష్, కృష్ణ ,ముని ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత నివారణ చర్యలు చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలి: సీపీఐ

○యూరియా కృత్రిమ కొరతకు అధికారులు అడ్డుకట్ట వేయాలి ○ అక్రమ వ్యాపారాన్ని అధికారులు అదుపు చేయాలి

○బ్లాకులో 400కు విక్రయిస్తున్న అక్రమ వ్యాపారులు

**పెనుబల్లి, ఆగస్ట్ 25 (జనంసాక్షి)** రైతాంగాన్ని యూరియా కొరత తీవ్రం గా వేధిస్తున్నదని తక్షణం యూరియా కొరత తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల తహసీల్దార్ ఎస్ వినారాయణ మూర్తి కి వినతిపత్రం సమర్పించారు, ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మినేని సుధాకర్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వరితో పాటు పత్తి మిరప వంటి మె ట్ట పైర్లు సాగవుతున్నాయని, కానీ రైతులకు యూరియా కొరత తీవ్రంగా వేధిస్తుందని అన్నారు, యూరియా రైతాంగ అవసరాల కోసం కాకుండా వాణిజ్య ఇతర అవసరాలకువాడుతున్నారని,ప్రైవేట్ వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నా వ్యవసాయ అధికారులువారికి కొమ్ము కస్తూ రైతు అవసరాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు, అధికారు లు తక్షణం మండల రైతులకు సరిపడా యూరియా ను దిగుమతి చేయాలని, కృత్రిమ కొరత సృష్టించి రైతులను ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న దొంగ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సరియం నాగేశ్వరరావు, సిపిఐ మండల నాయకులు పొదిల



భాస్కర్,చిల్లిముంత మధు, పి ఏ సి ఎస్ డైరెక్టర్ పద్దం జోగయ్య, వట్టం శ్రీను, గుంజా వెంకటేశ్వరావు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు కమిషన్ వెంటనే చెల్లించాలి

### తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

**కామేపల్లి,ఆగస్టు25(జనం సాక్షి):-** కామేపల్లి మండల పరిధిలోని అనేకగ్రామాల్లో పనిచేస్తున్న రేషన్ డీలర్లకు తక్షణమే కమిషన్ అందజేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి బానోత్ నరసింహ నాయక్ విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయం ముందు రేషన్ డీలర్లు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసిల్దార్ సిహెచ్ సుధాకర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ నాయక్ మాట్లాడుతూ గత ఈ 5 నెలల నుండి రేషన్ డీలర్లకు ఇవ్వాల్సిన కమిషన్ తక్షణమే చెల్లించాలని రేషన్ డీలర్ల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. మండల తాసిల్దార్ కు డీలర్ సంఘ నాయకులు ఇచ్చిన వినతి పత్రాన్ని అందుకొని తమరి సమస్యలను పరిష్కరించేందుకు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి మాట్లాడి తమకు న్యాయం జరిగేటట్టు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బి కుమార్.కే రవి మండల నాయకులు బి శంకర్,ఎం మంగీలాల్, రాంబాయి.ఎం వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## బంజర సంతలో సెల్ఫోన్ ల చోరీ కేసులో పోలీసు విచారణ

**బూర్గంపహాడ్ ఆగష్టు 25 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ సంతలో శుక్రవారం సాయంత్రం సెల్ఫోన్లు చోరీకి గురికావడం తో పాటు ఇద్దరు బాధితులకు సంబంధించిన ఫోన్ల నుంచి డబ్బులు విత్ డ్రా అయిన సంఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఎస్ ఐ లు మేడా ప్రసాద్, నాగభిక్షం సోమవారం సెల్ఫోన్ చోరీకి గురైన బాధితుడు తాపీమేస్త్రి పొక్కుల రవి ని సంత ప్రాంతంలోనే విచారించారు. సంతలో కూరగాయలు, నిత్యావసరాల నిమిత్తం శుక్రవారం సాయంత్రం 6.30 గంటల సమయంలో వెళ్లానని, వాటిని కొనుగోలు చేస్తున్న క్రమంలో పై జేబులో ఉన్న సెల్ఫోన్ అక్కడున్న ప్రజల రద్దీ కారణంగా కనిపించలేదు. తర్వాత ఫోన్ పోయినట్లు గుర్తించానని మరుసటి రోజు స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. అయితే సెల్ఫోన్ పౌచ్ లో ఏటీఎం ఉండటంతో ఆ ఏటీఎం నుంచి రూ. 29 వేలు ఒకసారి, రూ.3వేలు మరోసారి విత్ డ్రా అయినట్లు గుర్తించానని చెబుతూ బ్యాంకు స్టేట్మెంట్ను ఎస్ ఐ కి బాధితుడి అందజేశాడు. విచారణ పూర్తికాగానే చోరీకి పాల్పడిన వారిని త్వరలోనే పట్టుకుంటామని విచారణలో తెలిపారు.



# రైతులకు యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**మధిర, ఆగస్టు 25 జనం సాక్షి :**




రైతులకు సరిపడా యూరియా అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,రైతు సంఘం మధిర మండల అధ్యక్షులు పంగా శేషగిరిరావు ఆరోపించారు.సోమవారం సిపిఐ అనుబంధం తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో మధిర తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి రైతాంగ సమస్యలపై షరతులతో కూడిన మెమోరాండం అందించారు.అనంతరం రైతు సంఘం మండల కార్యదర్శి చావా మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో బెజవాడ రవి బాబు,పంగ శేషగిరిరావు మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం రైతులకు యూరియాను తగ్గించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.రాష్ట్రంలోని రైతులకు వర్షాలకాలనికి సరిపడి యూరియాను అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.జిల్లాలోని సహకార సంఘ గోదాముల వద్ద తెల్లవారుజాము నుంచే రైతులు క్యూలు కట్టి యూరియా బస్తాల కోసం నిలుచున్న వారి భాధలను పట్టిం చుకునే వారే లేకుండాపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంత జరుగుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం జిల్లాలలో యూరియా కొరత లేదు రైతులు ఆందోళనలు చెందవద్దని ప్రకటనలు చేస్తున్నారన్నారు.అలాగే ప్రైవేటు వ్యాపారులు కూడా ఇదే అదునుగా భావించి ఒక యూరియా బస్తా రూ 310 నుంచి రూ.350 వరకు అమ్ముతూ యూరియాతో పాటు మిగతా ఫర్టిలైజర్‌లను కొను గోలు చేస్తేనే యూరియాను ఇస్తామని అవసరం లేకున్న ఇతర ఫర్టిలైజర్ మందులను రైతులకు అంటగడుతున్నారని వారిపై వ్యవసాయ శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.గతంలో ప్రతి సహకార సంఘ గోదాంలల్లో నిల్వ ఉండే యూరియా బస్తాలు కనిపించడం లేదన్నారు.ప్రభుత్వం రామగుండం ఎరువుల కర్మాగారం నుంచి వీలైనంత త్వరగా యూరియా తీసుకునే అంశంపై దృష్టి ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు.సాంకేతిక సమస్యలతో యూరియా ఉత్పత్తి నిలిచిపోయిన ఆర్ ఎఫ్ సి ఎల్ లో మరమ్మతులు పూర్తిచేసి ఉత్పత్తి ప్రారంభిస్తే రైతులకు యూరియా సమస్య వచ్చేది కాదన్నారు.ఇప్పటి కైనా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు స్పందించి సీజన్‌కు సరిపడా యూరియాను అందించాలని లేకుంటే సిపిఐ,రైతు సంఘం అధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులతో ఆందోళనలు ధర్నాలు చేపడుతామన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రహీం,సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు,సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, మంగళగిరి రామాంజనం, చెరుకూరి వెంకటేశ్వరావు, తలారి రమేష్,కొండూరి నాగేశ్వరరావు,రంగు నాగకృష్ణ,సట్టు అశోక్, పరుచూరి మురళి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు,ఊట్ల కామేశ్వరరావు,ఎస్ కే కొండ తదితరులు పాల్గొన్నారు.



# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని టిడిపి వినతి

మధిర, ఆగస్టు 25 జనం సాక్షి:

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో మధిర ను సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని ముగ్గులోకిదించి, వున్నరోడ్లన్నీ నిలువుగా పగలగొట్టి, పనులు పూర్తిచేయకుండా బిల్లులు పోగేసుకుంటున్న కాంట్రాక్టరు, చోద్యం చూస్తున్న మునిసిపాలిటీ అధికారులు, వెరశి పట్టణ ప్రజలకు నరకం చూపిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు, మధిర పట్టణ టిడిపి అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు ఆరోపించారు. తెలుగుదేశం ప్రతినిధి బృందం సోమవారం మున్సిపాలిటీ మేనేజర్ ను కలిసి ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుపుతూ తక్షణమే చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. రోడ్డు మధ్యలో తవ్విన గుంటల అడుగున పైపులు వేసి, తిరిగి తవ్విన మట్టితోనే అరకొరగా పైన కప్పారని, ఇటీవల కురిసిన వర్షానికి మట్టి కుంగి పెద్ద పెద్ద గోతులు పడి, కనీసం నడవటానికి కూడా యిబ్బందులు పడ్డారని, కొన్నిచోట్ల వాహనాలు దిగబడ్డాయని, అయినా పట్టించుకునే నాథుడు లేడని దుయ్యబట్టారు. ఇప్పటికైనా తవ్విన గుంతలను స్టోన్ డస్ట్ తో రోడ్డు మంధం వరకూ వేసేవిధంగా కాంట్రాక్టర్ ను ఆదేశించాలని, ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలని, లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ తరపున ప్రత్యక్ష కార్యాచరణ చేపడతామని టిడిపి నాయకులు తెలిపారు. ప్రతినిధి బృందంలో పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు మేడా వెంకటేశ్వరరావు, పట్టణ మాజీ కౌన్సిలర్ ములకలపల్లి వినయ్, అంగడాల పార్వతి, అంగడాల గోపి వున్నారు.



# ఎరువుల దుకాణాలు తనిఖీ

**అధిక ధరలకు ఎరువులను అమ్మిన**

**ఇతర మందులను లింక్ పెట్టి అమ్మిన కఠిన చర్యలు**

**సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర**

**చింతకాని , ఆగస్టు 25 (జనంసాక్షి)**

చింతకాని మండల పరిధిలోని చింతకాని, నాగిలిగొండ, పాతర్లపాడు నాగులవంచ గ్రామాల్లోని ఫెర్టిలైజర్ షాపులను ఎరువుల దుకాణాలు తనిఖీ సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర తనిఖీ నిర్వహించారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్ ,బిల్ బుక్, ఇన్వాయిస్ లను పరిశీలించారు. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని , రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని మనకు జిల్లా నుంచి ఎప్పటికప్పుడు మండల కోటను కేటాయిస్తున్నారని రైతులు ఎవరు ఆందోళనపడొద్దని, ప్రవేట్ ఎరువుల డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని స్వర్ణ విజయ చంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి మానస పాల్గొన్నారు.



# యూరియా కొరతపై సిపిఐ, ఏఐకేఎస్ ధర్నా

**ఖమ్మం రూరల్,ఆగస్టు 25(జనంసాక్షి) :**



ఖమ్మం రూరల్ రైతులకు యూరియా కొరతను నివారించి, సరిపడా యూరియాను సరఫరా చేయాలని సిపిఐ, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో రెవిన్యూ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. దీనిని సిపిఐ రాష్ట్ర పార్టీ, రైతు సంఘం ఇచ్చిన పిలుపుమేరకు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వాలు తక్షణమే ఈ సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ పిల్లి రాంప్రసాద్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీరా రామ్మూర్తి, జిల్లా సమితి సభ్యులు ఎడ్లపల్లి శంకరయ్య, వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, ఏఐకేఎస్ మండల అధ్యక్ష-కార్యదర్శులు మామిడి సుదర్శన్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, నాయకులు దండి రంగారావు బూరా నాగేశ్వరరావు బత్తిని సీతారాములు బట్ట బాబు బండి వెంకటేశ్వర్లు దనమూర్తి మహేష్ జగన్ తద్దే రామకృష్ణ , లగిశెట్టి రమేష్ , బియ్యాల రాజు, ధరావత్ కృష్ణ , మేళ్లచెరువు రవి, పానమకుల కృపాకర్, ఏవైఎఫ్ నాయకులు మిరియాల నరుణ్ తేజ్, ధనియాకుల మహేష్ ,ఏఎస్ఎఫ్ మండల కార్యదర్శి బూర మనోజ్, సిపిఐ సోషల్ మీడియా ఇన్చార్జ్ రెబ్బగొండ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నదానం



**చంద్రుగొండ, ఆగస్టు 25 (జనం సాక్షి):**

శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో సోమవారాన్ని పురస్కరించుకొని మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక కార్యక్రమం వైభవంగా నిర్వహించబడ్డాయి. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది.అన్నపురెడ్డిపల్లి గ్రామస్తులు కొండేటి విజయ, సంధ్య ల కుమార్తె పునర్విక డింపుల్ శ్రీ పుట్టినరోజు సందర్భంగా ఆలయంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, ఆలయ మేనేజర్ పివి రమణ, పూర్ణచంద్రరావు, బుచ్చమ్మ, గ్రామస్థులు, భక్తులు పాల్గొని మహాప్రసాదాన్ని స్వీకరించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం

**చింతలపాలెం (జనంసాక్షి)**

సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, నక్కగూడెం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్లు నందిరెడ్డి ఇంద్రరెడ్డి,చిలకల శ్రీనివాసరెడ్డి,మాజీ ఎంపీపీ జాను చోక్లా నాయక్,మాజీ ఎంపీటీసీ తోట అంజయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు శంకరాచారి,మాజీ సర్పంచులు బాదే కాశయ్య,రుక్మా నాయక్,నాగేశ్వరరావు, లాలు,మాజీ ఉపసర్పంచ్ లకావత్ సైదులు,తొండపు శ్రీనివాసరెడ్డి,సంగు సైదు హుస్సేన్,బత్తుల సైదిరెడ్డి,గడ్డం రాజశేఖర్ రెడ్డి,దాదా బుడే,పప్పు జానీ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ దొంగల కార్తీక్ యాదవ్,బారెడ్డి మోహన్ రెడ్డి,బారెడ్డి రామకృష్ణారెడ్డి,గోపిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఆశా వర్కర్లు,ఏఎన్ఎంలు,వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



# మట్టి గణపతినే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..

○ మట్టి ప్రతిమలే ముద్దు.. పి ఓ పి విగ్రహాలు వద్దు.. ○ పిఓపి విగ్రహాలపై తయారీపై ప్రభుత్వం నిషేధించాలి..



**మణుగూరు, ఆగస్టు 25 (జనంసాక్షి):** పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో ప్రజలు కలిసి మెలసి చేసుకొనే అతి పెద్ద పండుగ వినాయక చవితి ఈ ఉత్సవాలను ఆనందంగా భక్తి శ్రద్ధలతో ఊరు వాడ చిన్నా పెద్ద ఎంతో ఘనంగా జరుపుకుంటారు. ఈనెల 27వ తేదీ నుంచి వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. అన్ని ప్రాంతాల్లో ఉత్సవాల ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. వినాయక చవితిని జరుపుకోవాలంటే ప్రధానంగా కావాల్సింది గణపయ్య విగ్రహం. అయితే చాలా మంది మార్కెట్‌లో సులువుగా దొరికేది ఖరీదైన ఎత్తైన విగ్రహాలకే మొగ్గు చూపుతున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ (పీఓపీ)తో తయారు చేసిన రంగురంగుల బొజ్జ గణపయ్యలను తెచ్చుకొని పూజిస్తారు. ఎత్తుగా కలర్ ఫుల్ గా ఉండాలని గొప్ప కోసమే పేరు కోసమో రసాయనాలతో తయారు చేసిన ఈ విగ్రహాల తెస్తున్నారు. దీని వల్ల పర్యావరణానికి ఎంత నష్టం జరుగుతోందో ఎవ్వరూ ఆలోచించడం లేదు. పర్యావరణానికి ఎంతో శ్రేయస్కరమైనా మట్టి విగ్రహాలను పూజిస్తే పర్యావరణానికి, నీటి కాలుష్యానికి మంచిదని మేధావులు విద్యావంతులు చెబుతున్నారు. అలాగే సహజ సిద్ధంగా ప్రకృతిలో దొరికే ముడిసరుకుతో చేసే వినాయక ప్రతిమలనే పూజించాలని పురాణాలు కూడా చెబుతున్నాయి.

**మట్టి ప్రతిమలే ముద్దు:**

మట్టికి, మనిషికి విడదీయరాని బంధం ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే మానవ మనుగడ ప్రకృతితో ముడిపడి వుంది. ప్రకృతి ఆరాధనతో మొదలైన పూజలు ఇప్పుడు విగ్రహ ఆరాధన వరకు వచ్చాయి. ఇది కేవలం వినాయక చవితికి సాధ్యం చవితి ఉత్సవాల అనంతరం స్వామివారి విగ్రహాన్ని నిమజ్జనం చేయాలి. గతంలో చెరువులోని బంక మట్టి తీసుకొచ్చి విగ్రహం తయారుచేసి పూజించి తర్వాత అదే నీటిలో నిమజ్జనం చేయటం సాంప్రదాయంగా మారింది. మట్టితో చేయాలంటే ఎక్కువకాలం పడుతుందని తయారీదారులు, కళాకారులు సులువుగా విగ్రహాలను తయారు చేసేందుకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో గణపయ్య విగ్రహాలను తయారు చేస్తున్నారు. వీటి తయారీకి తక్కువ సమయం ఎక్కువ లాభాలు వస్తున్నందున విగ్రహాల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. జిల్లాలో వేల సంఖ్యల్లో పెద్ద విగ్రహాలను మండపాల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఈ విగ్రహాల వల్ల పర్యావరణానికి పెనుముప్పు సంభవించే ప్రమాదముందని పర్యావరణ ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు. పిఓపి వద్దు మట్టి ప్రతిమలే ముద్దు అంటున్నారు.

**మట్టి విగ్రహాలతో కలిగే ప్రయోజనాలు:**

సహజ సిద్ధంగా లభించే బంకమట్టితో చేసే విగ్రహాలు త్వరగా నీటిలోకరిగిపోతాయి. పురాతన కాలం నుంచి మట్టి విగ్రహాలను వాడటం ఆచారంగా వస్తోంది

మట్టి విగ్రహాలను నిమజ్జనం వల్ల ఎలాంటి నష్టం ఉండదు. కాలుష్యానికి ఎలాంటి హాని చేయదు. మట్టితో చేసిన విగ్రహాల వల్ల ఆరోగ్యానికి అటు పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుంది.

**పి ఓ పి విగ్రహాల వల్ల కలిగే నష్టాలు:**

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసే విగ్రహాలు త్వరగా నీటిలో కరగవు. ఈ విగ్రహాల్లో జిప్సం, మెగ్నీషియం, పాదరసం, సీసం, కాడ్మియం, కార్బన్ వంటి అవశేషాలు ఉంటాయి. ఈ విగ్రహాలు నీటిని కలుషితం చేస్తాయి. నీటిని తాగితే జీర్ణకోశవ్యాధులు సంక్రమిస్తాయి. నీటిలో ఉండే చేపలు వంటి జీవరాసులు కూడా రోగాల బారిన పడతాయి. రసాయనాలు నీటిలో కలుషితమై చర్మవ్యాధులు ,కేన్సర్ వ్యాధికి దారితీస్తుంది. రసాయనిక రంగులు కలిసిన నీరు పంట పొలాలకు చేరితే దిగుబడులు తగ్గిపోతాయి. అలాగే ఆహార ఉత్పత్తులను కలుషితం చేస్తుంది. అందుకే ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాలు వద్దు.. మట్టి గణపతే ముద్దు..

**ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి:**

పిఓపి గణపతి విగ్రహాలు వాడకూడదని ఎంత చెప్పినా, ఇంకా చాలా చోట్ల అవే కనిపిస్తున్నాయి కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే పిఓపి విగ్రహాల తయారీ నిషేధించారు. మున్సిపాలిటీలు ఉచితంగా లేదా తక్కువ ధరకు మట్టి గణపతులను అందించాలి. పాఠశాలలు, కాలేజీలు, దేవాలయాల వద్ద మట్టి గణపతి వినియోగంపై వారికి అవగాహన కల్పించాలి. పర్యావరణ హిత గణపతి శోభాయాత్రలు, నాటకాలు, పాటల ద్వారా సందేశం ఇవ్వాలి టీవీ, పత్రికలు, సోషల్ మీడియాలో పిఓపి విగ్రహాల దుష్ప్రభావాలు గురించి ప్రచారం చేయాలి. పిల్లలు, యువత మట్టితో గణపతిని తామే తయారు చేసుకునేలా శిక్షణ ఇవ్వాలి రసాయన రంగుల బదులు పసుపు, కుంకుమ, బెల్లం, చాయా పొడి వంటి సహజ పదార్థాలతో రంగులు వేయాలి. చిన్న మట్టి గణపతులను ఇంట్లోనే బకెట్ నీటిలో నిమజ్జనం చేసి ఆ నీటిని మొక్కలకు ఉపయోగించేలా అవగాహన కల్పించాలి.

**మట్టి విగ్రహాల వాడకం పెంచాలి:**



మట్టి ప్రతిమలే పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయి. పి ఓ పి విగ్రహాల తయారీ వినియోగం అమ్మకంపై 2023లో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్ జి టి) నిషేధిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఇతర రాష్ట్రాలలో పీ ఓ పి విగ్రహాల తయారీ కొన్ని చోట్ల నిషేధించారు. మన రాష్ట్రంలో పూర్తిగా అమలు చేయలేదు. తెలంగాణలో కొంతమంది మట్టి విగ్రహాలని తయారు చేస్తున్నారు. మట్టి విగ్రహాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. తద్వారా మట్టి విగ్రహాల వాడకం పెరుగుతోంది..

**టి.ప్రసాద్ రావు - మున్సిపల్ కమీషనర్, మణుగూరు.**



## సకాలంలో రైతులకు యూరియా అందించాలి

**చంద్రుగొండ, ఆగస్టు 25 (జనంసాక్షి):** సకాలంలో రైతులకు యూరియా అందించాలని చంద్రుగొండ మండల బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అయ్యన్నపాలెం రైతువేదిక వద్దకు నాయకులు చేరుకొని నిరసన వ్యక్తం చేసి ఏవో వినయ్ వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా అందజేయకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని వచ్చిన కొద్దిపాటి యూరియా కోసం రైతులు పడిగాపులు కాసి ఉదయం నుంచి సొసైటీల వద్ద తిండి తిప్ప లేకుండా ఉండే పరిస్థితి ఏర్పడిందని వెంటనే రైతులకు యూరియా అందించాలని లేనిపక్షంలో ద దఫాలుగా ఆందోళనలు నిర్వహిస్తామని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, రాఘవులు, మేడామోహన్రావు, భూపతి రమేష్, సూరా వెంకటేశ్వర్లు, చీదల్ల పవన్ కుమార్, శ్రావణ్,వెంకటేశ్వర్లు, కెలోత్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## జాగటి ముత్తయ్య మృతి బాధాకరం

### ఎమ్మెల్యే బాలు నాయక్



**కొండమల్లేపల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి):** మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాగటి ముత్తయ్య మరణం బాధాకరం అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు సోమవారం అయన స్వగృహంలో జాగటి ముత్తయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారివెంట నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేట్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, మాజీ ఎంపిటిసీ రాజు నాయక్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మంగ్య నాయక్ తదితరులు ఉన్నారు.

# హామీలు ఇచ్చి నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం : భాజపా జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి




**చంద్రుగొండ, ఆగస్టు 25( జనం సాక్షి):** ప్రజలను నమ్మించి బూటకపు హామీలు ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని భాజపా జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం చంద్రుగొండ మండల కేంద్రం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు భాజపా శ్రేణులు నిరసన ర్యాలీ నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్ లకు వినతి పత్రం అంద జేశారు. భాజాపా మండల అధ్యక్షుడు నల్ల మోతు రఘుపతి రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రుగొండ మండలంలో రైతులకు పక్కనుండి సీతారామ ప్రాజెక్ట్ నీరు పారుతున్న వాటిని వాడుకోలేని పరిస్థితిని వెంటనే రైతులకు ఉప కాలువలు నిర్మించి సాగునీరు అందించాలని కోరారు. 2500 ఎకరాల ఆయకట్టు ఉన్న వెంగళరావు సాగర్ ప్రాజెక్టు పనులను వర్షాకాలంలో ప్రారంభించడం ఎంతవరకు చదవని దీని వలన రైతులకు ఒరిగేదేమీ లేదని ఇప్పటివరకు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి తాత్కాలికంగా కట్టిన కట్ట ఇటీవల కురిసిన వర్షాలకు తెగిపోవడం తో చేసిన పని అంతా వృధాగా మారిందని విమర్శించారు. మద్దుకూరు మూలమలుపు తరచుగా జిల్లా పరిషత్ హై స్కూల్ ఎదురుగా లారీలు ఇతర వాహనాలు పడి ప్రజానీకానికి పాఠశాల చదువుతున్న విద్యార్థులు క్షణం క్షణం భయం భయంగా గడుపుతున్నారని నేషనల్ హైవే అధికారులు ఆ మూలమలుపును సందర్శించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తొలుత మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాజపా నాయకులు భద్రాద్రి జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి , చంద్రుగొండ మండల బిజెపి అధ్యక్షులు నల మోతు రఘుపతిరావు ,జిల్లా కౌన్సిల్ మెంబర్ గుగులోతు రాజేష్, జిల్లా నాయకులు భోగి కృష్ణ, ప్రధాన కార్యదర్శి లు భూక్య రాంపండు ,గుగులోతు రాంబాబు, అన్నపరెడ్డిపల్లి మండల అధ్యక్షులు జుబ్బూరి రమేష్, గుగులోత్ జ్యోతి నాయక్, కుక్కడపు రామారావు, రసపుత్ర వందనము, పెద్దిని సతీశ్, ,దేవి, వీరపనేని సతీష్, గంగుల తిరుపతమ్మ, కొప్పుల నరేష్,, తేజావత్ బాబు, రాయల వెంకటేష్, తంబల రవి, గూడా ముత్యాల రావు పాల్గొన్నారు.

# జాతీయ, అంతర్జాతీయ స్థాయి టెన్నిస్ టోర్నమెంటును జిల్లాకు తీసుకురావడం ప్రశంసనీయం

## భువనగిరి లో ప్రముఖ టెన్నిస్ ఆటగాడు రాజా నరసింహారావు స్మారక ఐటిఎఫ్ - జె 60 టెన్నిస్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభం

### ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి









**భువనగిరి, ఆగస్టు 25(జనంసాక్షి)**
ప్రతిష్టాత్మకమైన రాజా నర్సింహరావు స్మారక ఐటిఎఫ్ – జె 60 టెన్నిస్ టోర్నమెంట్ నేడు న్యూ డైమెన్షన్ టెన్నిస్ అకాడమీ (%చీణూూ%) భువనగిరి లో ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్ అండర్–18 బాలురు మరియు బాలికల విభాగాలలో జరుగుతోంది. దేశీయ మరియు అంతర్జాతీయ స్థాయి ఆటగాళ్లు ఇందులో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కుంబం అనిల్‌కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర టెన్నిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్‌కుమార్ ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. ఎన్‌డీటీఏ మేనేజింగ్ డైరెక్టర్ సుబాష్ రెడ్డి పులిమమిడి స్వాగత ప్రసంగంలో భువనగిరిలో పాఠశాల పిల్లల కోసం క్రీడా వసతుల అభివృద్ధి గురించి ప్రస్తావించారు. ఎమ్మెల్యే తన ప్రసంగంలో, అంతర్జాతీయ స్థాయి టోర్నమెంట్‌ను భువనగిరికి తీసుకురావడంలో యాదాద్రి భువనగిరి జిల్లా టెన్నిస్ అసోసియేషన్ చేసిన కృషిని ప్రశంసించారు. ఇటువంటి పోటీలు జిల్లాలో క్రీడలను ప్రోత్సహించి, భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడానికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఎన్. వెంకటరెడ్డి, వైబీడీటీఏ అధ్యక్షుడు, ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ టోర్నమెంట్‌ను జిల్లా సంఘం స్వయంగా నిర్వహించడం ఇదే మొదటి సారి అని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ మరియు అంతర్జాతీయ టోర్నమెంట్‌లు భువనగిరిలో నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. దిద్దీ బాలాజీ, వైబీడీటీఏ ఉపాధ్యక్షుడు, తెలంగాణలో టెన్నిస్ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ప్రముఖ టెన్నిస్ ఆటగాడు రాజా నర్సింహరావు సేవలను స్మరించారు. ఆయన జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్ నిర్వహించబడిందని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో అమెరికా, దక్షిణ కొరియా, ఫ్రాన్స్ వంటి పలు దేశాల నుంచి 180 మంది ఆటగాళ్లు పాల్గొంటున్నారు. అలాగే, భారతదేశంలోని పలు రాష్ట్రాల నుండి అగ్రశ్రేణి క్రీడాకారులు కూడా భువనగిరికి విచ్చేశారు.



# ఏటీఎం హారికి ఆత్మీయ వీడుకోలు..

**కనగల్, ఆగస్టు 25 (జనం సాక్షి)**
మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఏ.పి. ఎం) గా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన సంకు హారికి మండల మహిళా సమైక్య కార్యాలయంలో సోమవారం ఐకెపి సిబ్బంది, సంఘ బంధాల వివో ఏలు, ఆత్మీయ వీడుకోలు సమావేశం ఏర్పాటుచేసి శాల్వాతో ఘనంగా సన్మానించి మెమోటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మై సే శ్వరరావు, సీసీలు ప్రభాకర్, విజయ లక్ష్మి,వసంత, వి బి కే లు సుజాత, కోటేశ్వరి, కలమ్మ, ఎల్ సుజాత, తదితరులున్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలను కేటాయించాలి

## సిపిఎం మండల కార్యదర్శి రవి



**తిరుమలగిరి (సాగర్) ఆగస్టు 25 (జనంసాక్షి):**
ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాల కోసం వెంటనే భూములను కేటాయించాలని సీపీఎం మండల కార్యదర్శి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ తిరుమలగిరి మండల సమావేశం నిర్వహించారు .అనంతరం ఇన్చార్జి తహసిల్దార్ అనిల్ కుమార్ ను కలిసి ,ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు కోసం భూములను కేటాయించవలసిందిగా కోరామని, గతంలో పలుమార్లు తహసిల్దార్ కు వినతి పత్రాలు అందజేసినప్పటికీ, స్థలం కేటాయించకుండా దాటవేసే ధోరణి ప్రదర్శిస్తున్నారని అన్నారు . మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాలలో నడుస్తున్న పట్టించుకోకుండా ,ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నప్పటికీ పట్టించుకోవడంలేదని తహసీల్దారును ఎప్పుడు కలిసిన సర్వేయర్లు అందుబాటులో లేరంటూ, ఇతర కారణాలు చెబుతూ దాటవేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వ కార్యాలయాల కోసం స్థలాన్ని కేటాయించేంతవరకు పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు వేములకొండ పుల్లయ్య , కమిటీ సభ్యులు జగదీష్, శివ తదితరులున్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మాడ్గులపల్లి ఆగస్టు 25 (జనంసాక్షి):**
నల్లగొండమాజీశాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారంమాడ్గులపల్లి మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి గ్రామశాఖ అధ్యక్షుడు పుల్లెంల ఏడుకొండల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగాబిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కందిమళ్ళ నరేందర్ రెడ్డి, యువ నాయకుడు వెన్న శ్రవణ్ కుమార్ రెడ్డి లు కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయ కులు మాట్లాడుతూ కంచర్ల భూపాల్ రెడ్డి నాయకత్వంలో ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో మాజీమంత్రి గుంతకండ్ల జగధీశ్వర్వర్ రెడ్డి సహకారంతో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో నల్లగొండ నియోజకవర్గం పరుగులు పెట్టిందన్నారు. అమలుకు సాధ్యం కానీ అనేక అబద్ధపుహామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. రైతులకు అవసరమైన యూరియాను అందించడంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ చిత్తశుద్ధి అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులునేలపట్ల లక్ష్మయ్య, మల్లెపల్లి ఎంకన్న, జూకూరి స్టాలిన్ ,అలుగువెల్లి మాధవరెడ్డి ,నకిరేకంటి నరేష్, మేడం అంజయ్య, దాసరి నాగరాజు ,పుల్లెంల సర్వయ్య, మద్దెల వెంకన్న, దర్శనం అశోక్ ,జగంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియాతో వ్యవసాయ సాగులో విప్లవాత్మక మార్పులు : ఏవో జి.సరిత



**అడవిదేవులపల్లి జనం సాక్షి (ఆగస్టు 25)**
అడవిదేవుల పల్లి వ్యవసాయ రంగంలో నానో యూరియా ప్రాముఖ్యత రైతులకు ఎంతో ఉపయోగకరమని అడవిదేవుల పల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి జి. సరిత అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నాగార్జున జిల్లా సహకార మార్కెట్ సొసైటీ లిమిటెడ్ వద్ద రైతుల కు సాంప్రదాయ యూరియా వాడకం వల్ల నేల, వాతావరణ కాలుష్యం, పోషక ఖర్చులు వంటి సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. ఈ సమస్యలను అధిగమించేందుకు నానోటెక్నాలజీ ఆధారంగా అభివృద్ధి చేయబడిన నానో యూరియాతో విప్లవాత్మక పరిష్కారం లభిస్తుందని అన్నారు. నానో యూరియా 20–50 నానోమీటర్ల పరిమాణంలో ఉన్న నైట్రోజన్ కణాల ద్రవ రూపం. ఇది సాంప్రదాయ యూరియా కంటే 10,000 రెట్లు ఎక్కువ ఉపరితల వైశాల్యం కలిగి తక్కువ మోతాదులో ఎక్కువ నత్రజని అందిస్తుందని పేర్కొన్నారు. దీనిని పిచికారి చేస్తే నత్రజనిని తక్కువగా వాడి ఎక్కువ ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. ఒక ఎకరాకు 500 మి.లీ నానో యూరియా వేయడం ద్వారా పంటకు కావలసిన నత్రజని సమర్థవంతంగా అందిస్తుందని వివరించారు. మొక్కల ఆకు ద్వారా కణాలు సులభంగా రవాణై శీఘ్రమైన శోషణకు కారణమవుతాయని తెలిపారు. సాంప్రదాయ యూరియాతో పోల్చితే లోతుగా నిల్వ కావడం లేదా వాయు రూపంలో నత్రజని ఆవిరి తక్కువగా ఉంటుందన్నారు. దీని వలన పంట దిగుబడులు 10 నుంచి 20 శాతం ఎక్కువగా పెరుగుతాయని తెలిపారు. పత్రహారితం మెరుగుపడి, కిరణజన్య సంయోగ క్రియ సామర్థ్యం పెరుగుతుందని వెల్లడించారు. పంట నాణ్యత, ఆకుల ఆరోగ్యం, పండ్ల మెరుగుదలలో సహకరిస్తుందని తెలిపారు. నేల, నీరు, గాలి కాలుష్యాన్ని తగ్గించడంలో, పర్యావరణ హిత వ్యవసాయానికి నానో యూరియా ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. చీడుపీడలు, తెగుళ్ల వేగాన్ని తగ్గిస్తుందని , నిల్వ, రవాణా సౌకర్యంతో రైతులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.

**వాడే విధానం.**
నానో యూరియా వాడే విధానాన్ని వ్యవసాయ మండల అధికారి జి . సరిత రైతులకు వివరించారు. పంట క్రియాశీల వృద్ధి దశలో మూడుసార్లు (30–35 రోజుల్లో లేదా మార్పిడి తర్వాత 20–25 రోజుల్లో) ఒక లీటరు నీటిలో 2–4 మి.లీ నానో యూరియా కలిపి పిచికారి చేయాలి. ఇది అన్ని పంటలకు, అన్ని రకాల నేలలకు వర్తిస్తుంది. నానో యూరియాలో ఉండే నైట్రోజన్ (నత్రజని )కణాలు చిన్న పరిమాణంతో ఉండి నేల నుంచి గాలి, నీటిలో పోషకాల లీచింగ్, ఉద్గారాలు తగ్గుతాయి. దీని వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గి, వాతావరణ మార్పులపై ప్రభావం తక్కువవుతుందని పేర్కొన్నారు. నానో యూరియా వ్యవసాయ రంగంలో నూతన దశను తీసుకొస్తోందని తెలిపారు. తక్కువ నత్రజని వాడకం, పెరిగిన దిగుబడి, పర్యావరణ రక్షణ, రైతుల ఆదాయ పెరుగుదలకు ఇది సహాయం చేస్తోంది. సాంకేతికత పర్యావరణ అనుకూలతతో సమగ్ర వ్యవసాయాభివృద్ధికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి రాగ్య నాయక్, మండల రైతులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

**విద్యార్థులుచదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : గుడిపాటి సైదులు: ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్**





తుంగతుర్తి, ఆగస్టు 25,(జనం సాక్షి): గ్రామీణ ప్రాంతాల క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని అందులో భాగంగానే రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సీఎం నిర్ణయం తీసుకున్నాడని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు సోమవారం మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో మండల పరిధిలోని పాఠశాల విద్యార్థులకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు.ఎందరో జాతీయ క్రీడాకారులను తయారు చేసిన ఘనత వెంపటి గ్రామానికి ఉన్నదని అట్టి వారసత్వాన్ని నేటి విద్యార్థులు కొనసాగించి గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు .విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలనిఅన్నారు క్రీడలు దేహదారుద్యంతోపాటు మానసిక ఉల్లాసానికి దోహద పడడంతో పాటు విద్యార్థులలో స్నేహ భావాన్ని పెంపొందించడంతోపాటు క్రమశిక్షణ ఏర్పడుతుందన్నారు. విద్యార్థులు మంచి క్రీడాకారులుగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. గ్రామీణ ప్రాంత పాఠశాల విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు శారీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ముఖ్యంగా క్రమశిక్షణ ఏర్పడుతుందని అన్నారు, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ వెంపటి గ్రామం కబడ్డీ క్రీడలకు పెట్టింది పేరుగా ఎంతోమంది క్రీడాకారులుగా తీర్చిదిద్ది తద్వారా ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడే విధంగా తీర్చిదిద్దిన ఈ గ్రామంలో నిర్వహిస్తున్న పోటీలను నా చేతుల మీదుగా ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని క్రీడా పోటీల్లో ప్రతి విద్యార్థిని, విద్యార్థి గెలుపు ఓటమి పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓడినవారు నిరాశ చెందకుండా మళ్లీ గెలుపు కోసం ప్రయత్నం చేయాలన్నారు క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. అంతకుముందు వివిధ పాఠశాల విద్యార్థులు మార్చి ఫాస్ట్ లో పాల్గొన్నారు వెంపటి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పలువురు జాతీయ నాయకుల వేషధారణ తో పలువురుని ఆకట్టుకున్నారు. ఈ కబడ్డీ క్రీడలు రెండు రోజులు నిర్వహించనున్నట్లు ఎస్ జి ఎఫ్ మండల కన్వీనర్ కొండగడుపుల యాకయ్య తెలిపారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు మల్లేష్ తన చక్కటి వాగ్దాటి తో యాంకరింగ్ చేస్తూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. అనంతరం మార్చి ఫస్ట్ లో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతి తో పాటు షీల్డ్ ను బహూకరించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న. మండల విద్యాధికారి బోయినీ లింగయ్య, ఎస్ జి ఎఫ్ నియోజకవర్గ బాధ్యులు యాకన్న, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామ నరసమ్మ, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీను,రావులపల్లి ప్రధానోపాధ్యాయురాలు గీత, గ్రామ కార్యదర్శి వీరేందర్, క్రీడల నిర్వహణకు సహకరించిన దాతలు శ్రీకాంత్ చార్యులు,మాజీ ఎంపిటిసి గాజుల యాదగిరి, గుండగాని అంజయ్య, కోరుకొప్పుల చంద్రయ్య, రచ్చ చంద్రమౌళి,అబ్బ గాని మహేష్, వెంకన్న, వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మల్లేష్. పుల్లయ్య. యాదయ్య. అంబేద్కర్. శ్రీనివాస్. తో పాటు వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు వీటిలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు

# వెంటనే పరిష్కరించాలి

**మేళ్లచెరువు( జనంసాక్షి)**

నిర్మాణ రంగ కార్మికులు నిర్మించిన భవనాలలో ఉండి పాలన కొనసాగించే ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని మరిచిందని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం భవన నిర్మాణ నిర్మాణ కార్మిక సంఘం మూడవ మండల మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఈ రంగాన్ని నమ్ముకొని పనిచేస్తున్నారని వారికి వెల్ఫేర్ బోర్డు లో పేరు నమోదు చేసుకొనుటకు లేదా రెన్యువల్ విషయంలో ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించాలని కార్మికులు అనేకమార్లు వినతి పత్రాలు ఇచ్చిన పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం అవుతుందని, తక్షణమే ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన కమిటీ అధ్యక్షులుగా లకావత్ బాలాజీ నాయక్ ఉపాధ్యక్షులు షేక్ అస్సాం సాహెబ్ ప్రధాన కార్యదర్శి ధరావత్ శ్రీను కోశాధికారి జి రాము మహిళా కన్వీనర్ బానోతు పార్వతి కమిటీ సభ్యులుగా పి వెంకటేశ్వర్లు నరసయ్య నాగులు తిరుపతి నరసింహారావు వెంకట్రావు గురుస్వామి రంగమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను మండల కన్వీనర్ వట్టెపు సైదులు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కొమరరాజు నకరికంటి అంజయ్య శ్రీను గుంటూరు శ్రీను రాముడు వెంకటేశ్వర్లు ప్రభాకరు శ్రీరాములు సక్కు సైది సుజాత పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి.. ఆచూకీ కోసం సంప్రదించండి

చౌటుప్పల్ ఆగస్టు 25(జనం సాక్షి)



మతిస్థిమితం కోల్పోయిన ఓ వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన సంఘటన గతంలో జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. చౌటుప్పల్ మండలం బొర్రొలగూడెం పరిధిలో 65వ నెంబరు జాతీయ రహదారిపై తిరుగుతున్న ఓ మతిస్థిమితం లేని వ్యక్తి, జాతీయ రహదారి దాటుతుండగా, రాజమండ్రికి చెందిన ఆర్టీసీ బస్సు డీ కొట్టడంతో చిన్న చిన్న గాయలయ్యాయి. సమాచారం అందడంతో అక్కడకు చేరుకొని వెంటనే చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రకి తరలించారు. చికిత్స చేయించడం జరిగింది. చికిత్స అనంతరం ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసి, అనంతరం ఆ వ్యక్తిని చౌటుప్పల్ లోని అమ్మానాన్న ఆశ్రమంలో చేర్చడం జరిగింది. ఆ వ్యక్తి మానసిక పరిస్థితి బాగ లేకపోవడంతో, తన గురించి ఎటువంటి సమాచారం చెప్పడం లేదు. ఈ వ్యక్తి గురించి ఎటువంటి సమాచారం తెలిసినా 8712662744నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

## భారతీయ జనతా పార్టీ భువనగిరి మండల శాఖ చీర్క సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో మండల రెవెన్యూ అధికారికి పలు సమస్యల పై వినతి పత్రం

**భువనగిరి, ఆగష్టు 25(జనంసాక్షి)**

భారతీయ జనతా పార్టీ భువనగిరి మండల శాఖ అధ్యక్షులు చీర్కా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి మండలంలోని పలు గ్రామాలలో గల స్థానిక సమస్యల గురించి భువనగిరి తాహసిల్దార్ (ఎం ఆర్ ఓ) కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.దానిలో భాగంగా బొల్లే పల్లి గ్రామంలో చిన్న ఏరు పై గల వంతెన నిర్మాణము చేయవలసిందిగా కోరారు. నందనం నుండి బొల్లెపల్లి రోడ్డు మధ్యగల సిరివెనుకుంట చిన్నవాగు మీదుగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయించగలరని, బిఎన్ తిమ్మాపురం భూనిర్వాసితులకు న్యాయం చేయగలరని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరిలో జాప్యం జరిగింది దానిని సరిచేసి నిరుపేదలను గుర్తించగలరు మండలంలోని పలు గ్రామాలలో పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి రోడ్ల మరమ్మత్తులు చేయించగలరు అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దానికి ఎమ్మార్వో గారు స్పందించి దానికి సంబంధించిన శాఖలకు ఫార్వర్డ్ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్ గారు, జిల్లా కౌన్సిల్ మెంబర్ బబ్బూరి సురేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్, సీనియర్ నాయకులు వెంకటేశం, మట్ట ఆంజనేయులు గౌడ్, బూరుగు మణికంఠ, నల్ల మాస రాజు, బబ్బూరి శంకర్, భువనగిరి సిద్దు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మండల సమస్యలపై బిజెపి నాయకుల వినతి

**రామన్నపేట,ఆగస్టు 25 (జనంసాక్షి):**

రామన్నపేట మండలంలోని పలు సమస్యలపై బిజెపి మండల అధ్యక్షులు మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య పాల్గొని మాట్లాడారు... ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువలు త్వరగా పూర్తిచేసి రైతులకు నీరు అందించాల్సిందిగా కోరారు. భూ నిర్వాసితులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో పరిశుభ్రత లోపించిందని తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల హాస్పిటల్ గా వెంటనే తీర్చిదిద్దేలా కృషి చేయాలని కోరారు.సుభాష్ సెంటర్ నుంచి బీసీ కాలనీ వరకు డబల్ రోడ్డుకి నిధులు కేటాయించి రోడ్డు వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాటి పాముల శివకృష్ణ,మండల ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్, బట్టే రమేష్, సీనియర్ నాయకులు కట్ట యాదయ్య, రేపాక యాదయ్య, మద్దెలపూరి ఐలయ్య,గజ్జల రాము, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, శివకుమార్, నరేష్, లింగస్వామి, సంజీవ,సైదులు బిజెపి బెల్లి లింగస్వామి,రమేష్ స్వామి, రాజయ్య, ముగ్గు నరసింహ, సుర్వి శేఖర్,శంకర్ రెడ్డి, మహేష్,వీరేష్, గణేష్, గణేష్, అశోక్,సుధాకర్, సైదులు పురుషోత్తం, నరసింహ, మాధవ్, వెంకన్న,సురేష్, వెంకటేష్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగ చిన్నారులకు ఉపకరణాల కోసం ఉచిత వైద్య శిబిరం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1 నుండి 18 సంవత్సరాల లోపు దివ్యాంగ చిన్నారుల కొరకు అవసరమయ్యే ఉపకరణాల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని సమగ్ర శిక్ష, అలింకో సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో ప్రత్యేక అవసరాలు గల 70 మంది చిన్నారులు పాల్గొన్నారు. అలింకో సంస్థ వారు వివిధ కేటగిరీలలో దివ్యాంగ చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆన్ లైన్ లో వివరాలను నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ యర్రంశెట్టి రాంబాబు, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, జిల్లా బుక్ డిపో మేనేజర్ గోలి పద్మ, ఐఈఆర్పీలు, స్పెషల్ ఎడ్యుకేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడంలో జిల్లా మంత్రులు విఫలం

**బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధగొని శ్రీనివాస్ గౌడ్**




**కనగల్, ఆగస్టు 25 (జనంసాక్షి)**

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఘోరంగా వైఫల్యం చెందారని బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదవోలు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామాలలో లింకు రోడ్ల పూర్తి, అర్హులైన నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ పై జి ఎడవెల్లి గ్రామం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు మహా పాదయాత్ర కొనసాగింది. ఈ మహా పాదయాత్రకు శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో కొనసాగుతున్న ముఖ్యమంత్రి నుండి మొదలుకొని మంత్రులు, ఎమ్మెల్యేలు తమ సొంత సంపాదన పై ఉన్న మోజును, ప్రజా సమస్యలపై చూపించడం లేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని కట్టుకొని కేంద్ర ప్రభుత్వంపై నిందల మోపటం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వానికి ముందుచూపు లేకనే యూరియా కొరత ఏర్పడిందని దీనికంతటికి రాష్ట్ర ప్రభుత్వం తోపాటు జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలన్న రు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిహెలికాప్టర్లు లో తిరగడానికి చూపుతున్న ఉత్సాహం జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదని ,రైతులను గోస పెట్టిన ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయని గుర్తు చేశారు. రోడ్ల శాఖ మంత్రి గా ఉండి నియోజకవర్గం లో మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చడానికి బడ్జెట్

**రైతులను గోస పెట్టిన ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయి**

కేటాయించకపోవడం సిగ్గుచేటని వెంటనే తన పదవికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దోరేపల్లి నుండి బోయిన్పల్లి వరకు, పొనుగోడు నుండి రామచంద్రాపురం, పొనుగోడు నుండి ఉడతల పల్లి వరకు, చర్ల గౌరారం వయ ధర్వేశిపురం మీదుగా ఎల్లమ్మ గుడి వరకు ఉన్న లింకు మట్టి రోడ్లకు నిధులను మంజూరీచి బీటీ రోడ్లుగా మార్చాలని, పొనుగోడు, చర్లగౌరారం గ్రామంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన నిరుపేదలకు పంచాలని, పార్టీలకతీతంగా అరులైన పేదలకు ఇందిరమ్మ కేటాయించాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ పద్మకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, పులకరం బిక్షం, పిండి పాపిరెడ్డి , పర్సనబోయిన బిక్షం, పంతంగి సైదులు గౌడ్, దాసరి వెంకన్న, బిక్షమాచారి,మాల వెంకటరెడ్డి, గోశెట్టి భద్రమ్మ, పాలకూరి సరిత, జిల్లా కళ్యాణి , తిరందాసు కనకయ్య, ఏ టెల్లి సైదులు, నీలకంఠ వెంకన్న, బైరగొన అశోక్, ఆదిమల్ల దేవేందర్, జక్కల నవీన్, కానుగు గోపి, పాశం నాగేందర్, పుల్కరం హరిబాబు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ లోవివిధ హోదాలో ఉన్న బాధ్యులు, మహిళలు పాల్గొన్నారు.



# అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్ కుమార్ కు ఘన సన్మానం

**ఐఏఎల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించిన న్యాయవాదులు**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న కలెక్టరేట్ లో జరిగిన వేడుకలలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చేతుల మీదుగా ఒకటో అదనపు కోర్ట్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్ కుమార్ న్యాయ విభాగం ప్రాసిక్యూషన్ లో అందించిన ఉత్తమ సేవలకు గాను ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జిల్లా అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తొగిటి మురళి మాట్లాడుతూ పలు కేసులలో నిష్పక్షపాతంగా బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేలా చేసిన సేవలను గుర్తిస్తూ ప్రశంసాపత్రం రావడం అభినందనీయమన్నారు.అనంతరం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదులు నిరంతరం విద్యార్థుల్లా కొత్త విషయాలను నేర్చుకోవడం ద్వారానే ప్రత్యేక గుర్తింపు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం, సీనియర్ న్యాయవాదులు విద్యాసాగర్, ఇబ్రహీం, డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు బొల్లెద్దు వెంకటరత్నం, ప్రవీణ్ కుమార్, న్యాయవాదులు పంతంగి కృష్ణ, డి.కిషోర్, అనంతుల సందీప్, తరుణ్ యాదవ్, శ్రీనివాస్, మహిళా న్యాయవాదులు సుజాత, సరిత, శశిరేఖ, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలి : కస్తూరి ఫౌండేషన్, జన విజ్ఞాన వేదిక**

మాడ్గులపల్లి ఆగస్టు 25 (జనంసాక్షి): ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునేఅనేక పండుగలనుప్రకృతిని,పుడమిని, ప్రజలను కాపాడమని కోరుతూజరుపుకుంటామని పర్యావారణాన్నిపరిరక్షించాల్సిన సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పర్యా వరణ పరిరక్షణ ప్రేమికుడు కస్తూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కస్తూరి. శ్రీచరణ్ ,కస్తూరి ఫౌండేషన్ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ గుడిపాటి కోటయ్య , జన విజ్ఞాన వేదికనల్లగొండ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి లు అన్నారు. వినాయక చవితి పర్వదినాన్నిపురస్కరించుకొని పర్యావరణానికి హాని కలిగించే రసాయనిక విగ్రహాలకుబదులు పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను మాత్రమే ప్రతిష్టించాలని మిర్యాలగూడ పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో ప్రతి ఏడాది కస్తూరి ఫౌండేషన్ సహకారంతో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మానవుడు సంఘజీవి అని భూమి, నేల, గాలి, నీరు, జంతువులు చెట్లు జీవులపై ఆధారపడి బతుకుతున్నామని గుర్తుంచుకోవడానికి జరుపుకునేదే వినాయక చవితి. సమస్త జీవకోటికి ప్రాణదారమైన నీరు అడుగంటడంవల్ల వందల అడుగుల లోతులకు బోరుబావులు దింపడం నీటికి కటకట ఏర్పడడం జరుగుతున్నదన్నారు. అంతంత మాత్రంగానే ఉన్న నీటి వనరులలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ కృత్రిమ రంగులతో ఏర్పాటుచేసినవినాయకులను నిమజ్జనం చేయడం వల్ల భూగర్భంలోని నీరు కలుషితమై నీటిలో నివసించే జలచరాలు చనిపోవడమే కాకుండా ఆ నీటిని ఉపయోగిస్తున్న పంట పొలాలు, తాగిన జంతువులు అనేక రకాల వ్యాధులతో ఇబ్బందులను ఎదుర్కొనే ప్రమాదం



ఉంటుందన్నారు.వినాయక విగ్రహాల తయారీలో జిప్సం సల్ఫర్ ఫాస్ఫరస్ మెగ్నీషియం మెర్క్యూరీ క్యాడ్మియం ఆర్సనిక్, కార్బన్ వంటి బాలలోహాలు అధిక మోతాదులో హానికరరసాయనాలు ఉపయోగించడం తో విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేసినప్పుడు ఆ నీరు కలుషితమై అనేక విధాలుగా సమస్త జీవకోటికి నష్టం వాటిల్లుతున్నదన్నారు. సమాజంలో అందరి మధ్య సోదర భావం పెంపొందించాలంటే తప్పనిసరిగా సంస్కృతి సాంప్రదాయాలనుకాపాడుతూ పండగలను చేసుకోవలసిన అవసరంఎంతైనాఉందన్నారు. హానికరమైన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన విగ్రహాలను కాకుండా బంకమట్టితో చేసిన విగ్రహాలను ప్రతిష్టించి పూజించి నీటిలో నిమజ్జనం చేయడం ద్వారా అవి వెంటనే నీటిలో కరిగి మనకు,జీవకోటికి ఎలాంటి హాని జరగకుండా ఉంటుందన్నారు.ఈ దిశగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అనేక ప్రాంతాలలో మట్టి విగ్రహాలను పూజించమని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుతెలిపారు. గత5ఏళు ్లగామిర్యాలగూడపట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా వినాయక చవితి రోజు కస్తూరి ఫౌండేషన్, జన విజ్ఞాన వేదిక, సంయుక్తం గా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నదన్నారు. పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని,లోకహితం కోసం వినాయకుడిని పూజించే క్రమంలో పర్యావరణానికి హాని కలగకుండా బంకమట్టితో చేసిన వినాయకుడిని పూజిస్తూ సహజ సిద్ధమైన రంగులు ఉన్న పసుపు కుంకుమ గంధం బియ్యం పొడి వాడుతూ పర్యావరణహిత నిమజ్జనం చేయడం ద్వారా నీటిని కలుషితం కాకుండా కాపాడవచ్చునన్నారు. ప్లాస్టిక్ సంచులను నిషేధిస్తూ వాడకుండా గుడ్డ సంచులను వాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించమని జనవిజ్ఞాన వేదికవేడుకుంటుందన్నారు.ఈ కార్యక్రమం లో జన విజ్ఞాన వేదికజే రాష్ట్ర నాయకులు కోలా శ్రీనివాస్, రమణా రెడ్డి, సత్యనారాయణ రావు, జిల్లా బాధ్యులు ఉస్మాన్ అలీ, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## నైతిక విలువలతో ఉత్తమ భవిష్యత్తుకు

# బాటలు వేసుకోవాలి

**మాదక ద్రవ్యాల నిర్మూలనకు కంకణ బద్దులు కావాలి**

**ఇంపాక్ట్ ట్రైనర్ ప్రవీణ్**




**మిర్యాలగూడ (జనంసాక్షి): ఆగస్టు 25 :** నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉత్తమ భవిష్యత్తును నిర్మాణం చేసుకోవచ్చని ఇంపాక్ట్ ట్రైనర్, ప్రముఖ మోటివేటర్ ప్రవీణ్ అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ లోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ భాస్కర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యువ వికాస్ కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడారు. నేడు యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. చదువుకునే వయసులో చెడు మార్గాలను ఎంచుకోకుండా ఉత్తమ మార్గాలను ఎంచుకోవడం ద్వారా తమ వ్యక్తిగత ఎదుగుదలతో పాటు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు అవుతారనీ అన్నారు. తమ పిల్లల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు తమ జీవితాలను పణంగా పెట్టి చదివిస్తారని వారి కష్టం పిల్లల విజయంతో తల్లిదండ్రులు సంతోషపడతారన్నారు. ప్రతి విద్యార్థి ఒక ఉత్తమ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని, దానిని సాధించేందుకు ఎలాంటి అవరోధాలు ఎదురొచ్చిన, ధైర్యంగా నిలబడి ముందుకు సాగాలని అవగాహన కల్పించారు. అనంతరం మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞను విద్యార్థుల చేత చేయించారు. 280 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మిర్యాలగూడ భాస్కర వ్యవస్థాపక అధ్యక్షుడు ఏచూరి మురహరి భాగ్యలక్ష్మి, కర్ర రామిరెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బిఎం నాయుడు తో పాటు పాఠశాల ప్రిన్సిపల్ అరుణకుమారి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





# సొసైటీ ఎరువుల గోడౌన్‌ను తనిఖీ చేసిన డీఏవో

## నానో యూరియాపై రైతులకు అవగాహన

**కారేపల్లి, అగష్టు25(జనంసాక్షి) :** కారేపల్లి సొసైటీ ఎరువుల గోడౌన్ ను జిల్లా వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య సోమవారం తనిఖీ చేశారు. స్టాక్, సేల్ రిజిస్టర్స్ ను పరిశీలించారు. గోడౌన్‌లో యూరియా, ఇతర ఎరువులను పరిశీలించారు. రైతులకు యూరియా ను ఏ విధంగా సరఫరా చేస్తున్నారో పరిశీలించారు. ఈసందర్బంగా రైతులతో డీఏవో మాట్లాడారు. నానో యూరియా పై అవగాహన కల్పించారు. నానో యూరియా తక్కువ ఖర్చు అధిక ప్రతిఫలం లభిస్తుందన్నారు. యూరియా బదులు నానో యూరియా వాడకం చేయాలని సూచించారు. నానో టెక్నాలజీ తో నత్రజని వృద్దాకాకుండా ఆకు ద్వారా మొక్కకాండం వరకు చేరుతుందన్నారు. యూరియా కు ఎక్కడ కొరతలేదని రైతులు అపోహకు గురికావద్దన్నారు. రైతులకు అవసరాలకు తగినట్లు ఎరువుల సరఫరా జరుగుతున్నట్లు తెలిపారు. డీఏవో వెంట ఏవో బట్టు అశోక్‌కుమార్, ఏఈవో బీ.నరేష్, సొసైటీ కార్యదర్శి బొల్లు హనుమంతరావు తదితరులు ఉన్నారు.



# మృతుని కుటుంబానికి గౌసుద్దీన్ వితరణ

**కారేపల్లి, అగష్టు25(జనంసాక్షి) :** కారేపల్లి గ్రామపంచాయతీ మాజీ కార్మికుడు ఆదెర్ల వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్‌కె.గౌసుద్దీన్ సోమవారం రూ.5వేలు, 50 కేజీల బియ్యంను వితరణ చేశారు. వీటిని మాజీ జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ చేతుల మీదిగా అందజేశారు. మృతునికి కుటుంబాన్ని పరామర్శించిన గౌసుద్దీన్ జీపీ కార్మికుడిగా ఆదెర్ల వెంకటయ్య చేసిన సేవలను కొనియాడారు. గ్రామపంచాయతీలో ఎవరికి ఏ ఆపద వచ్చినా తానున్నానంటూ గౌసుద్దీన్ ముందుకి వచ్చి ఆర్ధిక సాయం చేసి భరోసాకల్పిస్తున్నారు. గౌసుద్దీన్ సేవలను పలువురు కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మనిగొండ నాగేశ్వరరావు, పెద్దలు ఖలీలుల్లాఖాన్, బిక్షపతి, ఫిరోజ్, అబ్దుల్ వాహిద్, ముస్తాక్, దిండి లచ్చయ్య తదితరులు పాల్గన్నారు ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# కారేపల్లిలో రేషన్ డీలర్ల నిరసన

## పెండింగ్ కమీషన్ విడుదల చేయాలని డిమాండ్



**కారేపల్లి, అగష్టు 25 (జనంసాక్షి) :** రేషన్ డీలర్ల సమస్యలపై కారేపల్లి రేషన్ డీలర్లు సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నల్లబ్యాడ్జీలు ధరించి కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు కమీషన్ రాక పోవటంతో ఇబ్బందులు పడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. డీలర్ల సమస్యలపై తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు దారావత్ భద్రునాయక్, కార్యదర్శి షేక్ మతీన్ లు మాట్లాడుతూ రేషన్ డీలర్లకు నెల వారి కమీషన్ ప్రతి నెల విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 17,200మంది రేషన్ డీలర్లు ఉన్నారని, ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా 2025 ఏప్రిల్ వరకు నెలవారీగా జూన్, జూలై, ఆగస్టు మూడు నెలలకు కలిపి ఒకేసారి రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఏ నెల కమిషన్ ఆ నెలలో జమ చేయకపోవడం వల్ల రేషన్ డీలర్లు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు అందించే కమీషన్ వేరువేరుగా కాకుండా ఒకేసారి కమిషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం మండల ఉపాధ్యక్షులు ఈసం మంగతాయి, డీలర్లు సూర్యకుమార్, వీరభద్రం, నాగేశ్వరరావు, భూక్య భీముడు, గుగులోత్ మంగ్య, మంగీలాల్, బాసు, దళ్‌సింగ్, ఎల్లబోయిన వెంకన్న, ఒదల జానయ్య, గోపమ్మ, వీరభద్రమ్మ, కుర్సం నాగేశ్వరరావు, ఎట్టి నాగేశ్వరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలతో ప్రజలకు ఇబ్బంది కల్గించవద్దు

## పోలీసు సూచనలు పాటిస్తూ పండుగ జరపండి

**కారేపల్లి, అగష్టు25(జనంసాక్షి) :** గణేష్ మండపాలతో ట్రాఫిక్‌కు అంతరాయం, ప్రజలకు ఇబ్బందులు కల్గించవద్దని సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి సూచించారు. సోమవారం కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సీఐ మాట్లాడుతూ మండపాలలో, ఊరేగింపులలో అశ్లీల నత్యాలు నిషేధమన్నారు. రాత్రి 10.30 గంటల వరకు మాత్రమే సౌండ్ సిస్టమ్ వినియోగించుకోవాలన్నారు. మండపంలో లైటింగ్ కోసం సరైన విద్యుత్ అధికారుల అనుమతులు తీసుకోవాలన్నారు. రాత్రిపూట మండపం వద్ద తప్పని సరిగా పహారాకు ఉండాలన్నారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ లేదా నోడల్ ఆఫీసర్ సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సమావేశం కారేపల్లి ఎస్సై బైరు గోపి, కోదేత్రాచు, నవజ తదితరులు ఉన్నారు.



# అధికారుల పాలనలో సమస్యల తిష్ట

## ఎన్నికల హామీలు అమలు చేయాలి : ఐద్వా

**కారేపల్లి, అగష్టు 25 (జనంసాక్షి):** స్థానిక సంస్థలకు ఎన్నికలు లేక గ్రామాల సమస్యలను పట్టించుకునే వారు కరువైనారని కారేపల్లి మండల ఐద్వా కార్యదర్శి కొండబోయిన కొండబోయిన ఉమావతి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కారేపల్లిలో ఐద్వా మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షురాలు సూరబాక ధనమ్మ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో కొండబోయిన ఉమావతి మాట్లాడుతూ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు వాయిదా మీద వాయిదా వేస్తూ ప్రత్యేక అధికారులతో పాలన సాగిస్తుందన్నారు. గ్రామాలలో సమస్యల పరిష్కారంకు నిధులు లేవంటూ అధికారులు చేతులు ఎత్తివేశారన్నారు. వర్షాకాలం కావటంతో రహదారులు బురదమయం అవుతున్నాయని, మంచినీరు కలుషితం, వీధిలైట్లు లేక అవస్థలు పడుతున్నారన్నారు. పారిశుధ్యం కుంటుపడటంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఏడాదికి రూ.12వేలు, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, రూ.500 గ్యాస్ సిలిండర్ విద్యార్థులకు స్కూటీలు బాలింతలకు మెడికల్ కిట్టు, ఇందిరమ్మ ఇల్లు అంటూ ఆశ పెట్టి గద్దెనెక్కిన తర్వారా ఉచిత బస్ తప్ప మిగతా పథకాలు అమలు ఊసు ఎత్తతం లేదన్నారు. మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేకుంటే మహిళలను చైతన్య పర్చి హామీల అమలు కు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు కేసగాని నీలిమ,కరపటి రాంబాయి, బచ్చల బుజ్జమ్మ, పుప్పాల రమాదేవి, ఈసాల కౌసల్య, కొండబోయిన రమ్య, సుగుణ, అరుణ, లక్ష్మి, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ చర్చి నిర్మాణాన్ని కూల్చివేయాలని

# తహసిల్దార్ కు వినతి

**సంస్థాన్ నారాయణపురం. ఆగస్టు 25. (జనంసాక్షి):** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అక్రమంగా చర్చీ నిర్మించి అన్యమత ప్రచారం చేస్తున్నారు. గ్రామ కంఠానికి చెందిన భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టి వృద్ధులకు, వికలాంగులకు బిర్యానీ, వళ్ళు నొప్పులకు నూనెలు, మాత్రలు ఇచ్చి వారితో ప్రార్థనలు చేయిస్తున్నారు. సంస్థాన్ నారాయణపురం మండల ఎమ్మార్వో కి నిర్వాహకుల, అక్కడ ప్రార్థనలల్లో పాల్గొనే వారికి కుల ఆదాయం ధ్రువపాత్రలు ఇవ్వకూడదు అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అక్రమంగా నిర్మించిన చర్చిని కూల్చివేయాలు అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ సంస్థాన్ నారాయణపురం మండల ఉపాధ్యక్షులు రాసామళ్ళ ముత్యాలు, ప్రధాన కార్యదర్శి పట్నం బాలకృష్ణ,వి. హెచ్. పి కార్యకర్తలు నర్సింగ్ కిషోర్,నందగిరి జగత్, చెదురువెల్లి సాయి,ఏనుగు శివ,సూకం వంశీ, కొండా నవీన్,చెదురువెల్లి మహేష్,బోయిని కిరణ్, అజయ్,తదితరులు పాల్గొన్నారు.



## అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రైతాంగానికి అవసరమైన యూరియాను అందించి పంట పొలాలను రక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కావాల్సినంత యూరియాను సరఫరా చేయక వివక్ష చూపుతుందని అన్నారు. నెలరోజులుగా నాట్లు వేసిన రైతులు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.మార్కెట్‌లో యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాలపై వివక్ష చూపుతుందన్నారు.తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం పోరాడాలని డిమాండ్ చేశారు.ఖరీఫ్‌కు ముందు అధికారులు యూరియా స్టాక్ సరిపడా ఉందని చెప్పిన ఆ స్టాక్ ఏమైందని ప్రశ్నించారు.అక్రమ నిల్వలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## బిజెపి ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం



**భువనగిరి, ఆగష్టు 25 (జనంసాక్షి)**
బీజేపీ ఆధ్వర్యంలో నందనం లోని నీరా కేంద్రాన్ని సందర్శించి, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ ఉట్కూరి అశోక్ గౌడ్అనంతరం మీడియా తో మాట్లాడుతూ ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతాం అని అన్నారు. 566 జీవోను అమలు చేయాలని, ప్రతి సొసైటీ కి ఐదు ఎకరాలు ఇవ్వాలి, గీత కార్పోరేషన్ బోర్డు ఏర్పాటు చేసి నిధులు కేటాయించలి, వైన్స్ టెండర్ లలో 25% వాటాను సొసైటీలకు ఇవ్వాలని, రక్షణ పరికరాలు వెంటనే అందివ్వాలని, మరియు అదేవిధంగా ఎక్స్గ్రేసియా పెంచి గీత కార్మికులకు మోపెడ్ వాహనాలు ఇవ్వలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో నీరా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, గతం నుండి మూడు పార్టీలు తెలుగుదేశం, కాంగ్రెస్, బిఆర్ఎస్ మరి, మాడు సార్లు అధికారంలోకి వచ్చిన గాని గీత కార్మికుల సమస్యలు పరిష్కారం లేక ఇబ్బందులకు గురవుతున్నారు. గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, కొప్పుల యాదిరెడ్డి, కదిరి అచ్చయ్య, చంద మహేందర్, పట్నం శ్రీనివాస్, జైనపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి,భువనగిరి మండల అధ్యక్షులు సురేష్ రెడ్డి, రత్నపురం బలరాం, భువనగి సదానందం గౌడ్, పన్నాల చెంద్ర శేఖర్ రెడ్డి, డి.లక్ష్మీనారాయణ గౌడ్, తడిసిన మల్లారెడ్డి, కొక్కొండ లక్ష్మీనారాయణ, మేడి కొటేష్, మంగు నర్సింహ్మా రావు, బబ్బూరి సురేష్, తెల్దురి రాములు, గాదె శేఖర్, దయ్యాల కుమార స్వామి, మట్ట ఆంజనేయులు, నాగు వినోద్ కుమార్, బూరు మణికంత, మంగు నరసింహ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయాలని తహసిల్దార్ కి వినతిపత్రం

**సంస్థాన్ నారాయణపురం. ఆగస్టు 25. ( జనంసాక్షి):**
సంస్థాన్ నారాయణపురం మండలంలోని రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు ఐదు నెలల కమిషన్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. డీలర్ల సమస్యలను వివరిస్తూ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా గౌరవ వేతనం ఐదువేల రూపాయలు ఇన్సూరెన్స్ హమాలీ చార్జీలు చెల్లించాలని, డీలర్ల డిమాండ్ చేశారు. మా సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన చేస్తామని, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్లు పాల్గొన్నారు.





# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**వేములపల్లి/ మాడ్గులపల్లి ఆగస్టు 25 (జనంసాక్షి):**
గ్రామాల అభివృద్ధి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి– బిఎల్ఆర్ అన్నారు. పనుల జాతర 2025 కార్యక్రమంలో భాగంగా సోమవారం వేములపల్లి మండలం సల్కునూరు, మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడి భవనల నిర్మాణ పనులకు స్థానిక తాజా మాజీ ప్రజాప్రతి నిధులు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు ఎన్నికల హామీలో లేని అనేక పథ కాలను అమలు చేసిందన్నారు. గ్రామాల అభివృద్ధితోపాటు ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉండి కృతనిశ్చయం తో పనిచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల తో ప్రజలు ఆనందంగా ఉన్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థు లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



# యాంటీ ర్యాగింగ్ పై డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు అవగాహన

**రామన్నపేట, ఆగస్టు 25 (జనంసాక్షి):**
రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ప్రిన్సిపాల్ డా.రహత్ ఖానం అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పోలీసు శాఖ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యా వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని, ర్యాగింగ్ పాల్పడితే శిక్ష తప్పదని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్ లు చేసిన ఎలాంటి ఇబ్బందులు పెట్టిన వెంటనే ఉపాధ్యాయులకు తెలపాలని సూచించారు.ర్యాగింగ్ నిరోధక చట్టం, ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. రహత్ ఖానమ్ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ వంటి చెడు అలవాట్ల నుండి దూరంగా ఉండాలని, స్నేహభావం, సత్సంబంధాలు పెంపొందించుకోవాలని సూచించారు. అంతే కాకుండా ఫోక్సో చట్టం గురించి తెలియజేసి, ప్రతి విద్యార్థి అవగాహనతో కూడిన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పోస్టర్లు, కరపత్రాల పంపిణీ ద్వారా వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు రైతులపై చిత్తశుద్ధి లేదు!

## ◆అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు ధర్నా

## ◆రైతులకు యూరియా పంపిణీ చేయాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్

**పి.ఏ.పల్లి,ఆగస్టు 25 (జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మండలం అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యెలుగూరి వల్లపు రెడ్డి మాట్లాడుతూ రైతులకు యూరియా అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారని ఆయన అన్నారు.రైతులు యూరియా కొరకు తెల్లవారుజాము నుండే క్యూ లైన్ యందు చెప్పులు,పాస్ బుక్కులు,రాళ్లు పెట్టి సొసైటీ కేంద్రం వద్ద పడిగాపులు కాస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వానకాలంలో రైతులకు యూరియా ఎక్కువ అవసరం ఉంటది కాబట్టి రైతుల డిమాండ్ కు తగ్గట్టుగా రైతులకు యూరియా సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి,మంత్రులు గాలి మోటార్లయందు తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతూన్నారే తప్ప వారికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని ఆయన అన్నారు.కెసిఆర్ ప్రభుత్వ హాయంలో ఏనాడు కూడా రైతులు క్యూ లైన్ లో చెప్పులు,పాసుబుక్కులు పెట్టలేదని ఆయన అన్నారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తక్షణమే రైతులకు యూరియా సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మునగాల అంజిరెడ్డి, బొడ్డుపల్లి మహేందర్,హరి రాథోడ్, మాదా సుధాకర్ గౌడ్, అర్వపల్లి నరసింహ, కర్నాటి రవి ఎర్ర యాద గిరి, విష్ణువర్ధన్ రెడ్డి,పేర్ల రవి, రాయనబోయిన శ్రీను,నార్య,కిషన్ నాయక్,రమణంపల్లి వెంకట య్య, గోర్ల వెంకటయ్య,అనిల్,శ్రీనివాస్ చారి, సంకటి రాంబాబు, పేర్ల నాగేంద్రబాబు,పేర్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.






# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులను అరికట్టాలి

## సామాజిక కార్యకర్త ఆకారపు సైదులు..



**మిర్యాలగూడ, ఆగస్టు 25 (జనం సాక్షి)**
మిర్యాలగూడ పట్టణంలోని సుందర్ నగర్ లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సామాజిక కార్యకర్త ఆకారపు సైదులు అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుందర్ నగర్ వార్డ్ జనాభా 2500 కాగా అక్కడ వెలసిన బెల్ట్ షాపుల సంఖ్య 23 గా ఉండడం అక్కడి పరిస్థితి అద్దం పడుతుందన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా 24 గంటలు మద్యం అమ్మకాలు నిర్వహిస్తూ, నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం మత్తులో తూలుతున్న యువత మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ,రాత్రి వేళ అటువైపుగా వచ్చే పోయే వారి దగ్గర దౌర్జన్యంగా వసూళ్లకు పాల్పడుతున్న సందర్భాలు అనేకం చోటుచేసుకుంటు న్నాయనీ తెలిపారు . మద్యం మత్తులో నియంత్రణ కోల్పోయి ఎంతటి అగాయిత్యాలకైనా పాల్పడే అవకాశాలు ఉన్నాయన్నారు. పట్టణంలోని సుందర్ నగర్ మిర్యాలగూడ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్, సబ్ కలెక్టర్ కార్యాలయం లకు కూత వేటు దూరంలో ఉన్నప్పటికీ అధికారుల పర్యవేక్షణ కరు,వైందని ప్రజలు వాపోతున్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి బెల్ట్ షాపులు గంజాయి లాంటి మత్తు పదార్థాలను అరికట్టాలని, సుందర్ నగర్ యువత సన్మార్గంలో నడవడానికి పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షురాలు పెరుమండ్ల కుమారి , బొంగరాల వెంకటయ్య, కల్లూరి మల్లయ్య, చిర్ర మల్లయ్య, సిహెచ్ కొండల్, నీలకంఠ నాయక్, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కంచర్ల కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు.. బోయినపల్లి




**కనగల్, ఆగస్టు 25 (జనంసాక్షి)**
నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ధర్వేశిపుర శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి సన్నిధి లో ఆలయ అర్చకులచే భూపాల్ రెడ్డి పేరు నా గోత్ర నామార్చన కార్యక్రమం నిర్వహించి భూపాల్ రెడ్డిని అమ్మవారు ఎల్లవేళల కాపాడాలని, ఆయన ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు ఎల్లవేళలా సేవలను అందించాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని గ్రామ గ్రామాన టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి బాణాసంచాలు కాల్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కనగల్ పిఎసిఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, మాజీ సర్పంచ్ కడారి కృష్ణయ్య, నాయకులు జొన్నలగడ్డ శేఖర్ రెడ్డి, బోయినపల్లి జానయ్య గౌడ్, ఎర్ర మాద వెంకటరెడ్డి, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, సింగం మల్లేష్, నల్లబోతు యాదగిరి, పులకరం వెంకటేశం, కే సతీష్ ఊశయ్య కాశయ్య, జినుకుంట్లఅంజయ్య, శ్రవణ్, బైర్ నగేష్, జినుకుంట్ల నరసింహ, మర్రి రేణుక, మల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, అభిమానులు ఉన్నారు.

# ఉన్నత స్థానాలకు ఎదుగుతున్న గురుకుల విద్యార్థులు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
గురుకులాలలో చదివిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉంటారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కోహన్స్ స్వచ్ఛంద సంస్థ 12 లక్షల రూపాయల విలువ చేసే 276 డ్యూయల్ డెస్క్ బెంచీలను చివ్వెంల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల, కళాశాలకు అందజేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటారని, అందరికన్నా చురుకుగా, బాధ్యతగా వ్యవహరిస్తారని అన్నారు.ఉదయం నుంచి రాత్రి పడుకునే వరకు వారే తమ బాధ్యతలను స్వీకరిస్తారని అన్నారు.అందువల్ల భవిష్యత్తులో వీరు ఉన్నత స్థానంలో నిలుస్తారన్న నమ్మకం తనకు ఉందన్నారు. చివ్వెంల రెసిడెన్షియల్ పాఠశాలకు గత సంవత్సరం చిన్నచిన్న మరమ్మతులు చేయించడం జరిగిందని, ప్రస్తుతం టాయిలెట్స్, పైప్లైన్ నిర్మాణం ఇతర మరమతులకై రాష్ట్ర ప్రభుత్వం కోటి 16 లక్షలు రూపాయలను మంజూరు చేసిందని, టెక్నికల్ అనుమతి వచ్చిన వెంటనే పనులను ప్రారంభించి నాణ్యతతో పూర్తి చేయాలని ప్రిన్సిపాల్ ను, ఆర్ సిఓలను ఆదేశించారు. పాఠశాలలో లైబ్రరీ ఏర్పాటు చేయాలన్న విద్యార్థుల కోరిక మేరకు ప్రణాళిక రూపొందించి ప్రతిపాదనలు సమర్పించాలని ఆర్సిఓను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ చివ్వెంల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను రాష్ట్ర స్థాయిలో మోడల్ గా నిలపాలన్నదే తమ ధ్యేయమని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకులు సాధించి సూర్యాపేట జిల్లాకు గుర్తింపు తేవాలన్నారు.కోహన్స్ సంస్థ 12 లక్షల రూపాయలతో 276 డ్యూయల్ డెస్క్ బెంచీలు ఇవ్వడం పట్ల అభినందించారు. పాఠశాలలో సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అడిగిన వెంటనే టాయిలెట్ అవుట్ లెట్ పైపులైను కు సుధాకర్ పివిసి సంస్థ 2 లక్షల రూపాయలు ఇచ్చేందుకు ముందుకు రావడం సంతోషమని అన్నారు. పాఠశాలలో త్వరలోనే ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు కానుందని, అలాగే స్ప్రెడ్ ఇండియా సహకారంతో త్వరలోనే పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్ప్రెడ్ ఇండియా ఫౌండర్ శ్రీధర్ రెడ్డి, ఆర్సిఓ విద్యారాణి,పాఠశాల ప్రిన్సిపల్ విద్యాసాగర్, కోహన్స్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



### ఉత్తమ సేవలను అందించి

# మన్ననలు పొందాలి

## ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ద్విచక్ర వాహనదారులకు ఉత్తమమైన సేవలను అందించి వారి మన్ననలను పొందాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ రోడ్డులో త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా వారి స్వంత భవనంలోకి మార్చిన బజాజ్ బైక్ సర్వీస్ షోరూంను ఆయన ప్రారంభించి మాట్లాడారు.వాహన రంగంలో అనేక దేశాలలో బజాజ్ కంపెనీ ప్రత్యేక గుర్తింపును పొందిందని అన్నారు.కస్టమర్ల ఆదరణతోనే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని అన్నారు. నూతన టెక్నాలజీని ఉపయోగించుకొని నమ్మకం, నాణ్యతతో కూడిన సేవలతో అగ్ర భాగాన నిలవచ్చున్నారు. కంపెనీ ట్రైన్డ్ మెకానిక్ లతో అందించే సేవలను బజాజ్ కంపెనీ ద్విచక్రవాహనదారులు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, బజాజ్ సర్కిల్ హెడ్ రాజేష్ కుమార్, ఏఎస్ఎం వెంకట బాలాజీ, ఎండి విజయ మోహన్, వినీలా రెడ్డి, సర్వీస్ ఏజీఎం రాజేష్, సర్వీస్ మేనేజర్ వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు పొలగాని బాలు గౌడ్, గుణగంటి వంశీధర్, వేములకొండ పద్మ, డీసీసీ కార్యదర్శి రుద్రంగి రవి, డీసీసీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ వెన్న మధుకర్ రెడ్డి,నాయకులు మద్దెబోయిన శ్రీనివాస్, గౌస్, చందా దాసు, నర్సింగ్ మహేష్, బొజ్జ సంజయ్,మిద్దె శ్రవణ్, కోడి వెంకటయ్య, కొమరాజు శివ, రహీం తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరాలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం

### యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు

### ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన యూరియాను సరఫరా చేయాలి

### చిలకల వెంకన్న యాదవ్



**మిర్యాలగూడ ఆగస్టు 25 (జనంసాక్షి)**
యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైపల్యం చెందిందని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చిలకల వెంకన్న యాదవ్ ఆరోపించారు. సోమవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలోని ఆలగడప గ్రామంలోని పిఎసిఎస్ సొసైటీలో యూరియా కోసం రైతులు బారులు తీరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు యూరియా పై అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. మొదటి నుండి ఇబ్బందులు వస్తాయని తెలిసి కూడా ప్రభుత్వం సరైన దిశా నిర్దేశం చేయకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకొని యుద్ధ ప్రాతిపదికన యూరియాను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో రైతుల ఉసురు తగులుతుందని ప్రభుత్వానికి హెచ్చరించారు.

# ఆశా వర్కర్లకు తాను ఇచ్చిన వాగ్దానం ప్రకారం 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం ఇవ్వాలి

## సీఎం రేవంత్ రెడ్డి హామీ ప్రకారం ఆశా వర్కర్లకు కనీస వేతనం సబ్ సెంటర్ డ్యూటీలను రద్దు చేయాలి

### సిఐటి యు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, కార్యదర్శి కల్లూరి మల్లేశం



**భువనగిరి, ఆగస్టు 25 (జనంసాక్షి)**
సియం రేవంత్ రెడ్డిగ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఫిక్స్ వేతనం 18 వేలు ఇవ్వాలని,సబ్ సెంటర్ డ్యూటీలు రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నాలో ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలుగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తున్నారని,వీరికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇస్తానని ఎన్నికల ముందు వాగ్దానం చేశారని నేటికి రెండు సంవత్సరాలు కావస్తున్న అమలు చేయలేదని విమర్శించారు. ఒక వైపు ఆశాలకు అదనపు పని భారం మోపుతూ జాబ్ చాట్ లో లేని అనేక పనులు బలవంతంగా చేపిస్తూ ఆశలను పని ఒత్తిడికి గురిచేస్తున్నారని విమర్శించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఆశా వర్కర్లకు 62 ఏళ్ల వరకు పని భద్రత కల్పిస్తూ, రిటైర్మెంట్ తర్వాత లక్షా యాభై వేల గ్రాట్యూటీ ఇస్తూ, నూటా ఎనభై రోజుల(6 నెలలు) పాటు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇస్తున్నారన్నారు. మరి మన రాష్ట్రంలో కూడా అదే పని చేస్తున్న ఆశా వర్కర్లకు ఎందుకు అమలుచేయడం లేదని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్లకు తాను ఇచ్చిన వాగ్దానం ప్రకారం 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఏఎన్సి టార్గెట్లను రద్దు చేయాలని, సబ్ సెంటర్ డ్యూటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మనోహర్ సార్ గారికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ముక్కర్ల వెంకటమ్మ, కసగోని లలిత , జిల్లా ఉపాధ్యక్షురాలు రంగ సంతోష, కోశాధికారి పుష్ప, మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నాయకురాలు సీస కవిత,అర్చన్, జమున,నర్సమ్మ, మల్లేశ్వరి, అరుణ,సుజాత,పావని, సౌభాగ్య,శోభ,కలమ్మ, హేమలత, బాలమణి, అరుణ , రమ , ప్రమీల తదితరులు పాల్గొన్నారు.




## గణేష్ ఉత్సవాలకు ఆన్లైన్ అనుమతులు

# తప్పనిసరి తీసుకోవాలి

### ఎస్ఐ భాస్కర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, ఆగష్టు 25(జనం సాక్షి ):**
గణేష్ ఉత్సవాలకు ఆన్లైన్ అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని ఎస్ఐ భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలపై నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీస్ శాఖ రూపొందించిన వెబ్సైట్ నందు తప్పనిసరిగా policeportal.tspolice.gov.in పోర్టల్ లో మండల వ్యాప్తంగా ఉన్న గణేష్ ఉత్సవ కమిటీలు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకొని నిమజ్జనం అయ్యేంతవరకు నిర్వాహకులు మండపాల వద్ద తప్పనిసరిగా ఉండాలని సూచించారు. మండపాల వద్ద సౌండ్స్ తో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. పండుగను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ట్రాన్స్కో ఏ ఈ శ్రీనివాస్, ఇరిగేషన్ అధికారి దుర్గా, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి:తహసిల్దార్ నరేందర్



**కొండమల్లేపల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి):**
దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు సామాజిక భద్రతను అందించడం ప్రాథమిక జీవనోపాధిని అందించే వ్యక్తి మరణించినప్పుడు దుఖంలో ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడం కోసం ఈ పథకం కింద మరణించిన జీవనోపాధి కల్పించిన వ్యక్తి కుటుంబానికి ఒకేసారి 20 వేలు ఆర్థిక సహాయం అందించబడుతుందని ప్రజలు జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అనేది దారిద్ర్యరేఖ దిగువన ప్రకటించబడిన పేదరికంలో ఉన్న కుటుంబాలలో సవాళ్లను పరిష్కరించడానికి ప్రయత్నించే ప్రభుత్వ పథకం అని కుటుంబాన్ని పోషించే వ్యక్తి 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండి, ఏకైక సంపాదనదారుడు అయితే ప్రభుత్వం ఈ పథకం ద్వారా కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేస్తుందని అన్నారు. సహజ మరణం లేదా ప్రమాదవశాత్తు సంభవించిన మరణం ఏదైనా మరణించిన రెండేళ్లలోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఈ ఆర్థిక సహాయం సాధారణంగా కుటుంబంలోని వితంతువుకు లేదా అవివాహిత కుమార్తెకు లభిస్తుందన్నారు. దరఖాస్తు ప్రక్రియ కోసం గ్రామ స్థాయి అధికారుల ద్వారా సంబంధిత పత్రాలతో మండల తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఆమోదం పొందిన తర్వాత సహాయం కోసం ప్రభుత్వం అధికారిక వెబ్‌సైట్‌లో సమాచారం నమోదు చేయబడుతుందని తెలిపారు. అర్హత కలిగిన కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అంత్యోదయ అన్నా భీమా యోజన, జనశ్రీ భీమ యోజన కింద లబ్ధి పొందినవారు ఈ పథకానికి అర్హులు కాం న్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తులను తహశీల్దార్ కార్యాలయంలో సమర్పించవచ్చునని దరఖాస్తుతో పాటు మరణించిన వ్యక్తికి సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు, దారిద్ర్యరేఖకు దిగువనున్నట్లు తెలిపే రేషన్ కార్డు, సహాయం పొందేం దుకు దరఖాస్తు చేసిన కుటుంబ సభ్యునికి సంబంధించిన వ్యక్తిగత గుర్తింపు పత్రం, కుటుంబ సభ్యుని ధ్రువపత్రం, ఆధార్ లింక్ చేసిన బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ఖాతా, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను జత చేసి సమర్పించాలన్నారు. ఈ పథకం క్రింద మండల పరిధిలోని అన్ని గ్రామాలలో అర్హత ఉన్న వారందరూ లబ్ధి పొందే విధంగా దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## గణేష్ ఉత్సవ నిర్వాహకులకు అవగాహన సమావేశం

చందంపేట ఆగష్టు 25(జనం సాక్షి)
ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి: డిండి సర్కిల్ సిఐ బిసన్న వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిమజ్జనం సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని డిండి సర్కిల్ సిఐ బిసన్న అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం చందంపేట మండల కేంద్రం పోలేపల్లి ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులకు, డి.జె యజమానులకు గ్రామ పెద్దలకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక విగ్రహాల ప్రతిష్ట నుంచి నిమజ్జనం పూర్తయ్యేంత వరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. మండపం నిర్వ హకులు ఆన్లైన్ అప్లికేషన్ పూర్తి చేసి, విద్యుత్ శాఖ అనుమతి పత్రం, మైక్ పర్మిషన్ అనుమతి పత్రంతో జత చేసి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలని, డి.జె లకు ఎటువంటి అనుమతి లేదని, మత విద్వేషాలు రెచ్చగొట్టకుండా, ఇతరులకు ఇబ్బందులు పెట్టకుండా ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చందంపేట ఎస్సై లోకేష్ నేరేడుగొమ్ము ఎస్సై నాగేందర్ పాల్గొన్నారు




## రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు



**మునగాల, ఆగష్టు 25(జనంసాక్షి):**
2025-26 సంవత్సరానికి గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వ్యవసాయ పనిముట్లను రైతులకు 40 నుంచి 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నారని మునగాల మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా, చిన్న, సన్నకారు (5 ఎకరాలలోపు ఉన్న) రైతులకు 50% సబ్సిడీ వుంటుందని, పెద్ద రైతులకు 40% సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. మునగాల మండలానికి బ్యాటరీ లేదా చేతి పంపులు 182, తైవాన్ స్ప్రేయర్లు 27, రోటవేటర్లు 8, విత్తనాలు ఎరువులు వేసే సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ 2, కల్టివేటర్లు, వీల్స్, డిస్క్ హేరోలు 12, ట్రాక్టర్ తో గట్లు కాలువలు చేసే బండ్ ఫార్మర్ 1, పవర్ వీడర్1, బ్రష్ కట్టర్లు 2, పవర్ టిల్లర్లు 2, మొక్కజొన్న విత్తనాలు వలిసే మిషన్ 1, వరిగడ్డి కట్టే యంత్రాలు 2 ఉన్నాయని తెలిపారు. తెలుపబడిన వ్యవసాయ పనిముట్లు మునగాల మండలానికి సబ్సిడీపై అందుబాటులో కలవని, కావలసిన రైతులు సెప్టెంబర్ ఆరో తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి.. ధరఖాస్తు ఫారం, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ కు సంబంధించిన పనిముట్లైతే ట్రాక్టర్ ఆర్.సి జిరాక్స్ (భార్య పేరు మీద గానీ, భర్త పేరు మీద గానీ ట్రాక్టర్ ఉన్న పర్వాలేదు), పాస్ పోర్ట్ సైజ్ 2 ఫోటోలు తీసుకొని మునగాల మండల వ్యవసాయ అధికారి కార్యాలయానికి వస్తే రైతు కట్టవలసిన నగదు డిడిను తెలియజేస్తామని అన్నారు. వ్యవసాయ పనిముట్ల కొరకు ముందుగా దరఖాస్తు చేసిన రైతులకు మాత్రమే మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు.